విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు 7_50	రు 8_10
3 నెలలకు	22_50	24_30
6 నెలలకు	44_00	47_60
సంవత్సరమునకు	88_00	95_20

ఆదివారంతో సహా దినపత్రిక 25 పైసలు

VISALAANDHRA Phone No. 76201 ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

704963

పంపుటి 25 సంచిక 285 | విజయవాడ 2—2—76 సోమవారం | 4 పేజీలు 25 పైసలు

చదవండి!

కొత్తబాట

రాజకీయ వార పత్రిక

విడి ప్రతి 50 పైసలు

డి. ఎం. కె. ప్రభుత్వం రద్దుపట్ల సర్వత్రా హర్షం

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి కొనసాగుతున్నట్లు అధికార ప్రకటన

మద్రాసు, ఫిబ్రవరి 1

తమిళనాడులో డి. యం. కె. మంత్రి వర్గాన్ని రద్దు చేయడంపట్ల పలువురు హర్షాన్ని వెల్లడించారు

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం భక్తవత్సలం కేంద్ర ప్రభుత్వ చర్యపట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితులలో కేంద్రం సరైన చర్య తీసుకున్నదని అయన ఒక ప్రకటనలో నిన్న తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి

రాష్ట్రపతిపాలన విధించిన తరువాత రాష్ట్రంలో ఎలాంటి పరిణామాలు జరగలేదని ప్రశాంతంగా వుందని ఇక్కడికి అందిన వార్తలద్వారా తెలుస్తున్నదని అధికార వర్గాలు తెలియజేశాయి

రాష్ట్రమంతటా 14 రోజులపాటు సభలు సమావేశాలు, ప్రదర్శనలనిషేధిస్తూ 144వ సెక్షన్ క్రింద ఉత్తర్వులు జారీచేశారు

రాష్ట్రగవర్నర్ సలహాదారులుగా నియమించబడిన శ్రీయుతులు పి. శివ రావ్ ఆర్. వి. సుబ్రహ్మణ్యంలు నేటి సాయంత్రం తమ విధులను నిర్వహించటం ప్రారంభించారు

గతంలో గవర్నర్ శ్రీ కె. కె. షా రాజ్ భవన్‌లో యిద్దరు సలహాదారులను, ప్రభుత్వ పరిపాలన కార్యక్రమాలను తమపరిధిలోకి తమనంతర తర్వాతను గురించి చర్చించారు రాష్ట్రపతి పాలన విధించిన అన్ని జిల్లాల కలెక్టర్లకు తెలియచేసి శాంతి భద్రతలను కాపాడటానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు పంపారు.

ప్రజా విజయం

డి. యం. కె. ప్రభుత్వం రద్దు తమిళనాడు ప్రజల విజయమని రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వాల్లా పెంటయ్య సత్యాలు శ్రీ కళ్యాణ సుందరం తిరుచునాపల్లిలో ఒక ప్రకటనలో తెలియజేశారు

సరైన చర్య

తమిళనాడు కాంగ్రెసు ఉపాధ్యక్షులు, కామరాజ్ నాడార్ పక్షులు శ్రీ ఎం. అరుణాచలస్వామి కేంద్రం సర్వోచిత చర్య తీసుకున్నదని వ్యాఖ్యానించారు డి. ఎం. కె. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని దుర్వినియోగపరచటమే 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలులో విఫలమైందని అన్నారు

కరుణానిధి విజ్ఞప్తి

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి పత్రికా ప్రకటన చేస్తూ మహాత్మా గాంధీ, అన్నాదురై మార్గాన్ని అనుసరించి అహింసాయుత చర్యలకు పాల్పడకుండా, శాంతిని కాపాడాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 9 సంవత్సరాల పాటు తనతో సహకరించిన వారందరికి అయన కృతజ్ఞతలు తెలిపారు,

సాహసోపేతమైన చర్య

అనీతికి అరాచకానికి డి. యం. కె. ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ సాహసోపేతమైన చర్యతీసుకున్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి తమ పార్టీ పూర్తిగా బాసటగా వస్తున్నదని, అన్నా డి. యం. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్ ఒక ప్రకటనలో తెలియజేశారు దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ప్రధాన మంత్రి తీసుకునే ఇటువంటి చర్యలకు కాంగ్రెస్ తమపార్టీ బలపడుతుందని అన్నారు

విచ్ఛిన్నకర ప్రాంతీయ దురభిమాన శక్తులనుండి దేశాన్ని రక్షించేందుకు తగిన సమయంలో చర్య తీసుకున్నందుకు ప్రధానికి, రాష్ట్రపతికి కృతజ్ఞతలు తెలిపారు డి. యం. కె. ప్రభుత్వ అవినీతి చర్యలపై విచారణ కమిషన్‌ను నియమించి రాష్ట్రప్రజల దీర్ఘకాలిక కోర్కెను నెరవేర్చాలని కోరారు

రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే చర్య

కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్య రాష్ట్రంలో శాంతిపరిరక్షణకు, ఆర్థికాభివృద్ధికి దోహదం చేయగలదని రిపబ్లిక్ పార్టీ కాంగ్రెసుపక్ష నాయకులు శ్రీ ఎ. ఆర్. మారిముత్తు తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

సిండికేట్ నాయకుని హర్షం

పాపిస్టు డి. యం. కె. ప్రభుత్వం 9 సంవత్సరాల క్రూర పరిపాలనను రద్దు చేస్తూ కేంద్రం తర్వ తీసుకున్నందుకు సిండికేట్ నాయకులు శ్రీ పి. నెడు మారన్ హర్షాన్ని వెల్లడించారు.

మధురై జిల్లా (అర్బన్) కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ రాజీవమ్, మదురై జిల్లా (అర్బన్) సిండికేట్ అధ్యక్షులు శ్రీ ఎ. జి. సుబ్బరామన్, మద్రాసులోని కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ డి. రామకృష్ణన్‌లు కేంద్ర ప్రభుత్వ తర్వతల్ని హర్షాన్ని వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రికి టెలిగ్రాములు పంపారు,

ఎప్పుడో తీసుకోవలసిన చర్య

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధించు ఏనాడో తీసుకోవాలసిన తర్వతని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ ప్రదానకార్యదర్శి శ్రీ కె. షణ్ముగ సుందరం ఒక ప్రకటనలో తెలిపారు అత్యవసర పరిస్థితి 20 అంశాల ఆర్థిక కార్యక్రమం లాభాలను తమిళనాడు ప్రజలకూడా పొందటానికి రాష్ట్రపతిపాలన హామీ అని అయన అన్నారు.

సూతన శకం

తమిళనాడు ప్రజల స్వాతంత్ర్యంలో నూతన శకం ఈరోజు ఆరంభమైందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ పి. చిదంబరం అన్నారు.

శ్రీ పి. సుబ్రహ్మణ్యం

డి. యం. కె. ప్రభుత్వం తొలగింపు, రాష్ట్రపతి పాలన విధించు తమిళనాడుకు ఆహ్వానించదగిన పరిణామాలని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ పి. సుబ్రహ్మణ్యం బొంబాయిలో ఒక ప్రకటన చేస్తూ అన్నారు.

డి. యం. కె. ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దేందుకు చేయవలసింది ఎంతో వుందన్నారు.

ఇపిలోకం

"ఏడవకండి బావగారూ, పోతేపోతుందిలెండి వెధవ యెస్టేటూ చంద్రగోళంలో ఇంతకంటే పెద్ద యెస్టేటు సంపాదిద్దాం"

ఫ్లోర్ మిల్లు చౌకీదారు హత్య కేసులో ఇద్దరు వ్యక్తుల అరెస్టు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 1

బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని ఉషా ఫ్లోర్ మిల్లుకు వంచిన చౌకీదారు హత్య కేసుకు సంబంధించిన ఇద్దరు వ్యక్తులను హత్యానాలో అరెస్టుచేసి దొంగిలించబడిన రూ. 43 వేలలో రూ. 41,440 అను స్వాధీనపరచుకున్నట్లు నెరేడ్‌మెట్ నగర పోలీస్ కమిషనర్ శ్రీ శ్రీనివాసన్ వెల్లడించారు

నేటి సాయంత్రం కమిషనర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీ శ్రీనివాసన్ పై విషయం తెలియజేశారు

అరెస్టు కాబడిన ఇద్దరూ ఫ్లోర్ మిల్లుకు సంబంధించిన ఉద్యోగులేనని అయన చెప్పారు

ఫ్లోర్ మిల్లు క్యాషియర్ శ్రీ కళ్యా, అసిస్టెంట్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ దయానంద్, మరొక వ్యక్తి ఈ హత్యకు కారకులని ఇందులో ఇద్దరు అరెస్టుకాబడినవారిలో వున్నారని శ్రీ శ్రీనివాసన్ తెలిపారు

నార్సింగ్ ప్రాంతంలో శ్రీ భరంగ్ ఫ్రెడింగ్ పరిశ్రమని నెలకొల్పటానికై ఈ హత్య చేసినట్లు కమిషనర్ వివరించారు

ఎ.పి. క్రైమ్స్ రెండవ విభాగానికి చెందిన శ్రీ పి.వి. శేషగిరిరావు పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టరు కె. వీ. రెడ్డి డిటెక్టివ్ ఇన్‌స్పెక్టరు శ్రీ గులాం అహమ్మద్ అన్సారీ హత్యానాకు వెళ్ళి నేరస్థులను అరెస్టుచేశారు

గవర్నర్ సలహాదార్ల చర్చలు

తమిళనాడు ఉన్నతాధికారులతో

మద్రాసు ఫిబ్రవరి 1

తమిళనాడు గవర్నర్ సలహాదారులు శ్రీ పి. కె. దావే శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యంలు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని, ఇతర ఉన్నతాధికార్లను నేడు రాజ్ భవన్‌లో కలుసుకొని రాష్ట్ర పరిస్థితులపై గంటన్నరపైగా చర్చించారు,

రాష్ట్రంలోని పరిస్థితులను తెలుసుకునేందుకు సీనియర్ అధికార్లను కలుసుకున్నట్లు సమావేశం అనంతరం శ్రీ దావే పత్రికల వారికి తెలియజేశారు

రాష్ట్రంలోని డిపార్టుమెంటు ముఖ్యాధికార్ల సమావేశాన్ని రెండు మూడు రోజుల్లో ఏర్పాటు చేస్తామన్నారు

తరువాత రాష్ట్రంలోని జిల్లా కలెక్టరుతో సంప్రదించే కార్యక్రమం తీసుకుంటామని పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు జిల్లా కలెక్టర్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఇప్పుడు లేదన్నారు

ఆర్థిక కార్యక్రమం అమలులో పేదవర్గాల సహకారం

కాంగ్రెస్ వాదులకు శ్రీ బారువా విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 1

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని సరళం అమలు చేయడానికి గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని పేదల సహకారాన్ని తీసుకోవలసిందిగా కాంగ్రెసువాదులకు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ డి. కె. బారువా నేడు విజ్ఞప్తి చేశారు

20 అంశాల ఆర్థిక కార్యక్రమంపై రెండు రోజుల పనుసు శ్రీ బారువా ప్రారంభిస్తూ దేశ సామాజిక న్యాయం అన్న భావనలో యీ కార్యక్రమం గుణాత్మకమైన మార్పు తెచ్చిందన్నారు.

గతంలో తలపెట్టిన ఎన్నో పథకాలు అర్థం లేని వినాదాల స్థాయికి దిగజారి పోయాయి గరీబీ హఠావో నినాదాన్ని సందర్భ శుద్ధి లేకుండా వాడేశారు. నూతన ఆర్థిక కార్యక్రమానికి కూడా అదే గతి పట్టకూడదు

ఈ కార్యక్రమం అటు బలహీనవర్గాలకూ ఇటు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకూ ప్రయోజనం కలిగించింది దీన్ని శక్తివంతంగా అమలుచేయడానికి పట్టణ గ్రామీణ పేదల సహకారాన్ని కాంగ్రెస్‌వాదు పొందాలన్నారు.

"ఇన్‌స్టిట్యూట్‌పర్ పోషలిస్టు ఎడ్యుకేషన్ తిరుపతి పార్లమెంటు సభ్యులు శ్రీ కళిభూషణ్ ఈ సదస్సు ఏర్పరిచారు రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సుకు అనేకమంది పార్లమెంటు సభ్యులు వివిధ రాష్ట్రాల మంత్రులుహాజరయ్యారు

జాతీయ రంగంలో అంతర్జాతీయ ప్రతిబింబం

శ్రీమతి గాంధీ ప్రజాస్వామ్యాన్ని కూలదోసేందుకు గత రెండు మూడేళ్లుగా ఎత్తకం ప్రయత్నం జరిగిన యత్నాలను శ్రీ బారువా వివరించారు దేశంలో విచ్ఛిన్నకర శక్తులను వ్యతిరేకించి నిర్మూలించడానికి జాతీయ కృషి పరిణామే అత్యవసర పరిస్థితి అన్నారు

చిత్రమేమంటే అంతర్జాతీయ రంగంలో అమెరికా చైనాలు చేతులు కలిపినట్టే జాతీయ రంగంలో కరడుగట్టిన మితవాదులూ, అత్యంతవుగ్రవాదులూ మిలాఖత్ అయ్యారని చెప్పారు. ఆర్థిక కార్యక్రమాన్ని గానీ అత్యవసర పరిస్థితినిగానీ హడావుడిగా తొందరలో ప్రకటించలేదని స్పష్టం చేశారు.

కుడి, ఎడమ గొడవ లొద్దని శ్రీ సంజయ్ సలహా!

మితవాద, అతివాద సిద్ధాంత వివాదాల్లోకి కాంగ్రెసు పార్టీ మెరిట్ సభ్యులుగాని, కార్యకర్తలుగానీ దిగరాదనీ, యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ సంజయ్‌గాంధీ ప్రసంగిస్తూ అన్నారు

ఆర్థిక కార్యక్రమం అమలు చేయడానికి అందరూ కలిసి పని చేయాలి పార్టీ వారి నిర్ణాంత పద్ధతుల్లో ప్రభుత్వం ప్రారంభించిన ఆర్థిక కార్యక్రమాలు భగ్నమయ్యాయి ఇది మితవాద తర్వా, అతివాద తర్వా అని దర్శించేవిధంగా కాంగ్రెసు పార్టీ మెంబరు సానవనత్యులు తమ ప్రాంతాలలో పర్యటిస్తే ఒక్క నెలలో ఈ కార్యక్రమం కొత్త ఊపు అందుకుంటుంది

కాంగ్రెస్‌వారు ముందుగా ఏమీ విజాలు తెలుసుకోకుండా ప్రతిపక్షాల తీరేగింపులో దేరడం చూస్తే బాగా ఉంటుంది ఆర్థిక కార్యక్రమం అమలుకు కాంగ్రెస్‌వారి అడ్డంకులు కాకూడదు అన్నారు,

శ్రీమతి గాంధీ సందేశం

న్యూఢిల్లీ, నవంబర్ 31

భూ సంస్కరణలు, అత్యవసర పరిస్థితి సంవత్సరం పూర్తి చేయడంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలనీ వీటిని శేషం అతిక్రమణకు వదిలివేయరాదనీ ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

ఈ తర్వాతలో ప్రజల పాత్ర ఉండేందుకు ప్రభుత్వంగానీ కాంగ్రెస్ గానీ తగినంగా ఎమీ చేయలేదని అమె ఒప్పుకున్నారు.

20 అంశాల కార్యక్రమం పేదిక్కడ ప్రారంభమయిన జాతీయ సదస్సుకు అమె సందేశం పంపారు ఈ కార్యక్రమాన్ని ప్రజలు ప్రశంసించినంత మాత్రాన సరిపోదన్నారు.

జాతీయకరణ లక్ష్యాల సాధనకు కృషి :

బ్యాంకులకు శ్రీ పాయ్ విజ్ఞప్తి

మద్రాసు, ఫిబ్రవరి 1

బ్యాంకులు జాతీయకరణ లక్ష్యాలను సాధించటానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని బ్యాంకులకు కేంద్ర రసాయనాల మంత్రి శ్రీ వి. ఎ. పాయ్ నేడు విజ్ఞప్తిచేశారు, దక్షిణ దృష్ట్యా చూచినట్లయితే బ్యాంకులు పెరిగాయని, అయితే ప్రజలకు సేవచేసే విషయంలో ఇంకా సాధించవలసివుందని అన్నారు.

బ్యాంకర్స్ క్లబ్ సమావేశంలో అయన మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థను మరింత క్రియాశీలంగా తక్కువ ఖర్చుతో కూడుకున్నదిగా రూపొందించటానికి చట్టపరమైన మార్పులపై సూచనలు చేయవలసిందిగా అయన బ్యాంకర్లను కోరారు. రిజర్వు బ్యాంకు విధానంలో ఎలాంటి మార్పులు చేయాలి అన్న విషయాన్ని గురించి చర్చించి సూచించవలసింది బ్యాంకర్లేనని అన్నారు.

రిజర్వు బ్యాంకు అనుసరిస్తున్న కొన్ని విధానాలు ప్రతికూల స్వభావం కలిగి వున్నాయని అభివృద్ధికి దోహదం చేసేవిగా లేకపోవటం బ్యాంకర్లు గమనించవచ్చునని అలాంటి విధానాలను సవరించేందుకు బాధ్యతాయుతంగా సూచనలు చేయవచ్చునని అన్నారు.

కొత్తవాళ్ళు తమవల్ల మారిన దృక్పథాన్ని అవలంబించాలని జాతీయ బ్యాంకులకు అయన విజ్ఞప్తి చేశారు కాలం చెల్లిన భావనలకు స్వస్తిపలికి, జాతీయకరణ పథకాలు గ్రామీణ పేద ప్రజలకు బలహీనవర్గాల వారికి చెందేటట్లు చూడటం అవసరమని అయన అన్నారు. బ్యాంకుల రుణవిధానంలో మార్పురావాలని అన్నారు.

రుణాలకు హామీ అవసరమైనప్పటికి దానికి లేనిపోని ప్రాధాన్యతఇవ్వవలసిన అవసరం లేదని అన్నారు "రుణాలకు హామీ" అన్న భావనవల్ల కొంతమందికి సూత్రమే రుణ సౌకర్యం లభిస్తుందేగాని. ఆ నాలాలో వి విధ్వంసవర్గాలకు రుణాలు లభించవని అన్నారు.

దేశంలో సామాజిక ఆర్థిక పరివర్తనను తీసుకుచేందుకు జాతీయబ్యాంకులు కృషి చేయవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. బ్యాంకుల జాతీయకరణ లక్ష్యం ఇదేనని అన్నారు.

స్వచ్ఛంద సంస్థలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, ఫిబ్రవరి 1

గ్రామీణ ప్రాంతాలలో సేవా కార్యక్రమాలను కేంద్రీకరించాలని స్వచ్ఛంద సేవా సంస్థలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు విజ్ఞప్తి చేశారు

రోటరీ అంతర్జాతీయ జిల్లా సహకారంతో అయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలవద్దకు తీసుకువెళ్ళేందుకు అధికార యంత్రాంగం సరిపోదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని స్వచ్ఛంద సేవాసంస్థలు చేపట్టాలని అన్నారు.

పరిపక్వత, నిష్పాక్షికతల అనుసరించి కుటుంబ నియంత్రణను ప్రచారం చేయటానికి స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలనిఅన్నారు.

సామాజిక పరివర్తనకు సహకారబ్యాంకులు తోడ్పడాలి

రాష్ట్రపతి ఫకృద్దీన్ అలీఅహ్మద్ విజ్ఞప్తి

కలకత్తా, ఫిబ్రవరి 1

సామాజిక పరివర్తనకు దోహదపడేందుకు సహకార బ్యాంకుల కార్యకలాపాలను గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించాలని రాష్ట్రపతి శ్రీ ఫకృద్దీన్ అలీ అహ్మద్ నడిక్కడ అన్నారు

పశ్చిమ బెంగాల్ సహకార బ్యాంకు స్థాపన దినోత్సవాలను అయన ప్రారంభించారు రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి నూతన సహకారాన్ని రూపొందించాలి 70 ఏళ్ళుగా యీ దేశంలో ఉంటున్న సహకార సంస్థల దృక్పథాన్ని దేశఆర్థిక నిర్మాణానికి అనుగుణంగా మార్చాలి పూర్వ మండలంలో ఇతర ప్రాంతాలకు ఆదర్శ ప్రాయంగా పశ్చిమ బెంగాల్ సహకార బ్యాంకు ఉండి గలదని అన్నారు.

సభకు ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే అధ్యక్షత వహించారు పశ్చిమబంగ ఉన్న సౌకర్యాలను రాష్ట్ర సహకార బ్యాంకు చేపట్టిందన్నారు, 1975-76 లో వ్యవసాయ రుణాలకు బ్యాంకు పెట్టుబడి లక్ష్యం రు. 30 కోట్లు పూర్తి చేసి గలదని అభివృద్ధి ప్రకటించారు

అటాగో జట్టుచే 9 వికెట్లకు 252 పరుగులు

వెంకట్రాఘవన్‌కు 5 వికెట్లు

డర్బన్ (న్యూఢిల్లీ), ఫిబ్రవరి 1

భారత-అటాగో జట్ల మధ్య ఇక్కడి జరుగుతున్న మూడు రోజుల క్రికెట్‌పోటీలో రెండవ రోజు నేడు అట ముగిసే సమయానికి అటాగో జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 252 పరుగులు చేసింది దారిన అట స్పిన్నర్ వెంకటరాఘవన్ అయిదు వికెట్లు తీసుకున్నాడు జట్లు కాప్టెన్ బెడీ 3 వికెట్లు తీసుకున్నాడు

అటాగో జట్టు కాప్టెన్ గ్లీన్ అన్నర్ సెంచరీ చేశాడు

అన్నర్ అండర్‌సర్ కలిసి రెండవ వికెట్టుకు 148 పరుగులు చేశారు అన్నర్ అట ముగిసే సమయానికి 121 పరుగులతో ఇంకా ఆడుతున్నారు

అంతకుముందు భారతజట్టు అయిదు వికెట్లనష్టానికి 404 పరుగులుచేసి డిక్లేర్ చేసింది

వెస్టిండీస్‌చే 32 పరుగులు

పోర్టుఎలిజబెత్ ఫిబ్రవరి 1

ఆస్ట్రేలియా వెస్ట్ ఇండీస్ జట్టుకు ఇక్కడి జరుగుతున్న రెండవ టెస్టు పోటీలో వెస్టిండీస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో అట ముగిసే సమయానికి 8 వికెట్ల నష్టం లేకుండా 432 పరుగులు చేసింది. అంతకుముందు ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో 81 పరుగులకు ఆలౌట్ అయింది.

విజయవాడలో ఐదు బ్రిడ్జిల నిర్మాణం

7½ లక్షల గ్యాలన్ల నీటిసరఫరాకు మరో మూడు రిజర్వాయర్లు:

మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, ఫిబ్రవరి 1

విజయవాడలో రు. 80 లక్షల వ్యయంతో అందిరు రయిల్ కాల్వలపై ఐదు బ్రిడ్జిల నిర్మాణం నెల రోజులలో ప్రారంభం కానున్నది.

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడిక్కడ మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారులతో బ్రిడ్జిల నిర్మాణం, మంచినీటి సరఫరాపథకాలపై చర్చించారు "విశాలాంధ్ర విలేకరి"కి నీటి విషయాలు తెలుపుతూ బ్రిడ్జిల నిర్మాణం మార్చిలో ప్రారంభమై రు నెలలో పూర్తికాగలదన్నారు నిర్మాణ బాధ్యతను పి. డబ్ల్యు. డి. ఇరిగేషన్ శాఖకు అప్పగించి విధులను అందజేశామన్నారు

ఇందిరా కాల్వపై ఇందిరాశాఖవద్ద ఒక పెద్ద బ్రిడ్జి నిర్మిస్తారు ప్రస్తుతంవున్న కొత్తవంతెన ఎక్కువే మున్సిపల్ టి. టి. ఎక్కువ మరో పెద్ద బ్రిడ్జి నిర్మిస్తారు. విజయవాడ వచ్చిపోయే వాహనాలు త్వరగా, రద్దీ లేకుండా పోవటానికి యిది ఎలా ఉపయోగపడతాయి

రయిల్ కాల్వపై అలంకార్ టాకీస్‌వద్ద నిర్మితమవుతున్న బ్రిడ్జి ప్రక్కనే మరో పెద్ద బ్రిడ్జి నిర్మిస్తారు ప్రస్తుతంవున్నకాలేశ్వరావు వంతెనను పూర్తిగా తీసివేసి పెద్దవాటి బ్రిడ్జిని నిర్మిస్తారు ప్రభుత్వ హాస్పిటల్‌వద్ద రయిల్ కాల్వపై ప్రస్తుతంవున్న బ్రిడ్జి ప్రక్కనే మరో బ్రిడ్జిని నిర్మిస్తారు ఐదు బ్రిడ్జిలపైన భారీ వాహనాలు ప్రయాణించటానికి అవకాశం వుంటుంది బ్రిడ్జిల నిర్మాణం పూర్తయిన తర్వాత ఎలూరురోడ్డు, సాంబమూర్తిరోడ్డులో వన్‌వే ట్రాఫిక్‌ను ప్రవేశ పెట్టాలన్నది అధికారుల ఆలోచన.

7½ లక్షలగ్యాలన్ల రిజర్వాయర్లు

పట్టణంలో మంచినీటి సరఫరాను మెరుగు పరచటానికి మూడు రిజర్వాయర్లు నిర్మాణం ప్రారంభ మయింది.

మూడవరింగ్‌వద్ద రు. 4 లక్షల వ్యయంతో రెండు లక్షల గ్యాలన్ల సామర్థ్యం గల రిజర్వాయరు నిర్మాణం జరుగుతున్నది దీని నిర్మాణం మరో ఐదునెలలో పూర్తికాగలదు. మారుతినగర్, మాచవరం టౌన్‌వరకు విశాలాంధ్ర కార్యాలయం ఎదురుగావున్న ప్రాంతానికి యీ రిజర్వాయరు నుండి మంచినీరు యికముందు ఎక్కువగా లభ్యం కాగలదు,

గాంధీ పర్వతం పై రెండు లక్షల గ్యాలన్ల నీటిని సరఫరాచేసే రిజర్వాయరు రు. 1 లక్షల వ్యయంతో నిర్మాణం జరుగుతుంది

ప్రారంభం కానున్నది దీనివల్ల గాంధీ పర్వతంనుండి పద్మలతవరకు అటువైపు పోర్ మెరుగుగా ప్రాంతానికి మంచినీటి సరఫరా మెరుగుకాగలదు.

స్టేడియం అవరణలో 3½ లక్షల గ్యాలన్ల నీటిని సరఫరాచేసే ఒక రిజర్వాయరును రు. 7 లక్షల వ్యయంతో నిర్మించనున్నారు దీని నిర్మాణం మార్చిలో ప్రారంభంకాగలదు మొగల్రాజపురం, నవోదయకాలనీ, ఆంధ్ర హౌసింగ్, రంగానగర్, వెంకటేశ్వరనగర్ ప్రాంతాలకు యీ రిజర్వాయర్ నుండి మంచినీరు సరఫరా కాగలదు

పట్టణం త్వరితగతిన పెరుగుతున్నందున భవిష్యత్తులో కూడా ఎలాంటి యిబ్బందులు లేకుండా సమగ్ర మంచినీటి సరఫరా పథకాన్ని పూర్తి చేయడానికి మంత్రి అధికారులను కోరారు. స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. వి. రావు, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ప్రేమానంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ కృష్ణారావు మున్సిపల్ ఇంజనీర్ శ్రీ సత్యనారాయణ నేటి సమావేశంలో పాల్గొన్నారు.

గవర్నర్ పేట మాంస విక్రయశాల

గవర్నరుపేటలోని మాంస విక్రయశాలను అధునాతనంగా చేయనున్నట్లు, మూడు మాసాలలో ఈ పని పూర్తి కాగలదని మంత్రి వెల్లడించారు.

తమిళనాడులో పూర్తి శాంతి, భద్రతలు

గవర్నర్ సలహాదారు దావే వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 1

తమిళనాడులో ఎమర్జెన్సీ పూర్తిగా అదుపులో వున్నదని శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజలు సహకరిస్తున్నారని తమిళనాడు గవర్నర్ సలహాదారు శ్రీ పి. కె. దావే ప్రకటించారు

పత్రికా విలేకరు తో మాట్లాడుతూ కాసు బ్రహ్మానందరెడ్డి, వి. ఆర్. వి. సుబ్రహ్మణ్యంలు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోను యితర పి. డి. ఆర్ అధికారులతోను, చర్చించామని, వివిధ అంశాలను తెలుసుకున్నామని అన్నారు.

వివిధ కాలాదివసులను ఒకటి, రెండు రోజులలో కలుపుకుని జిల్లాలలో పర్యటిస్తానని శ్రీ దావే అన్నారు.

శ్రీ వి. బి. రాజు హైదరాబాద్ రాక

హైదరాబాద్, ఫిబ్రవరి 1

ఎ.బి.పి.పి ప్రధాన కార్యదర్శి నదిని రాష్ట్రతరపు ప్రత్యేకరిందాక ముదటిసారిగా ఆంధ్రప్రదేశ్ పర్యటన శ్రీ వి. బి. రాజు విమానాశ్రయంలో తుపాస్వాగతం అభించింది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు రంగారెడ్డి, కొత్తా రాజు, రాజమల్లు రాజారామ్, ఎమ్ సోలా వెంకటరావు, నరసారెడ్డి, అంజయ్య, కృష్ణమూర్తి నాయుడు, సూర్యనారాయణరాజు, వెంకట్రామిరెడ్డి పురుషోత్తమ రెడ్డి, దేవానందరావు, ఇంకా శ్రీమతి జయప్రద, శ్రీ. వి. నరసప్ప, హాయగ్రీవాచారి, పి. వెంకట్రామయ్య, వీరమాదనేని వెంకటనారాయణలు ఆయనకు విమానాశ్రయంలో స్వాగతం పలికారు

శ్రీ రాజు ప్రత్యేక వాహనంలో పూరేగింపుగా గాంధీభవన్ వరకు తీసుకువెళ్ళారు

ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థల రాష్ట్రస్థాయి సదస్సు ప్రారంభం

గుంటూరు, ఫిబ్రవరి 1

ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు ఎయిడెడ్ విద్యా సంస్థల ఉపాధ్యాయుల రాష్ట్రస్థాయి సదస్సు నేడు గుంటూరులోని స్టార్ గార్డెన్స్ హైస్కూల్లో ప్రారంభమైనది

రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి మెజ్జు మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు.

సదస్సు అధ్యక్షవర్గంగా ఎ.పి.టి.యు అధ్యక్షులు శ్రీ చేబ్రోలు లక్ష్మణరావు శ్రీ జి. జీవన్, శ్రీ పాలంగట్లు వ్యవహరించారు,

సభా ప్రారంభంలో జాతీయపతాకాన్ని జిల్లా సెక్రటరీ అధ్యక్షులు శ్రీ కాసు వెంగళరెడ్డి ఉపాధ్యాయ పెడరేషన్ పతాకాన్ని శ్రీ జీవన్, ఎ.పి.టి.యు పతాకాన్ని శ్రీ చేబ్రోలు లక్ష్మణరావులు ఆవిష్కరించారు

ఎ.పి.టి.యు ఉపాధ్యక్షులు శ్రీ సి. జగన్నాథం ముఖ్యఅతిథులను వేదికపైకి ఆహ్వానించి పూలమాలలతో సత్కరించారు,

ఆంధ్ర సెకండరీ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి. ఎల్. బెన్ని సదస్సును ప్రారంభించారు,

వేదికపై విద్యాశాఖ డాయిరెక్టర్ శ్రీ కమలా రామారావు, ఆంధ్ర యూనివర్సిటీ సిండికేట్ సభ్యులు శ్రీ జి. ఎల్. బెన్ని శాసనమండలి సభ్యులు శ్రీ కనపర్తి నాగయ్య శాసనమండలి సభ్యులు శ్రీయుతులు ఎం. కె. మాణిక్యరావు శివశామాజీ, మన్నారి మాత్యు ఆశీసులయ్యారు

ఉత్తమ ఉపాధ్యాయినిగా రాష్ట్రపతి బహుమతి పొందిన అమారి టి. ఎస్. మత్యును సభ తమవున్న సత్కారించారు

ఎ.పి.టి.యు ఉపాధ్యక్షులు శ్రీ సి. జగన్నాథం ముఖ్యఅతిథులను వేదికపైకి ఆహ్వానించి పూలమాలలతో సత్కరించారు,

ఆంధ్ర సెకండరీ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ జి. ఎల్. బెన్ని సదస్సును ప్రారంభించారు,

వేదికపై విద్యాశాఖ డాయిరెక్టర్ శ్రీ

గోయంకా గొలుసు పత్రికల సామ్రాజ్యంలో బిర్లాబైఠాయింపు

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గొలుసు పత్రికల అధ్యక్ష పదవిని రామనాథ్‌గోయెంకా నుండి హిందూస్థాన్ టైమ్స్ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడు కె. కె. బిర్లా తీసుకున్నట్లు వార్తలందుతున్నాయి.

పిల్చిద్దరిదీ ఒక ఒప్పందం. దీని మేరకు ఒక గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్‌గా గోయంకా కొనసాగుతారు బిర్లా మాత్రం ఒకే గొలుసు పత్రికల గుత్తాధిపతిగా ఉండే బదులు ఎక్స్‌ప్రెస్ గ్రూప్ వ్యవహారాలు కూడా చూస్తారు.

ఎక్స్‌ప్రెస్ దేశంలో కల్లా పెద్ద గొలుసు పత్రికల గ్రూప్. 3 కేంద్రాల నుండి దీని పత్రికలు వెలువడుతున్నాయి మరొకటి కొత్తగా జత కాబోతుంది.

గొలుసు పత్రికల గుత్తాధిపతి గోయంకా కళాత్మక క్రికెటే మ్రాము వలపోయాడు అత్యధికుడు ఆయనకేబలో వట్టి అయిదు రూపాయలు ఉన్నాయనే కథ ఒకటుంది ఘనుడు మహిత సమర్థుడైన గోయంకా పత్రికేతర రంగాలలో కూడా చేసిన విహారాలు, విన్యాసాలు వ్యవహారాలూ వార్తల మెంటులో పంకలపేజీలు కక్షణగా పేరుకున్నాయి ప్రతిమ వేతన పథకం తీర్చుకు పథకాలు చేసిన గోయంకా కార్మికులంటే తన అక్కసును దాచుకునే బాధించాడు.

మరోరకం మనిషి

మరో కె. కె. బిర్లా మరో రకం మనిషి సింబయాసిస్‌లోపెమ్స్ దాని సోదర పత్రికల పత్రికారంగ్రేక్షణం గురించి కార్మికులకే పెద్దగా తెలీదు

1969 దగ్గరలో ప్యాతంత్ర్యోద్యమంలో ఉత్తేజితులైన వ్యక్తులు అనేక పత్రికలు ఉత్సాహంగా ప్రారంభించారుగానీ జాతీయ బిలకించడానికి వాళ్ళదగ్గర పైసలుండేవి కావు అందుకని దీన్ని ఉత్తమం వడ్డీ వ్యాపారుల్లుగ్గర చేసుకు తెరిచుకుంటా ఇవ్వే ప్రతి చిన్న మొత్తానికీ బాగ్గ తగ్గ జమా కర్చులు రాస్తూనుండే లాభాలు తెలీదు. ప్రమాణగా కాల పత్రికలు నడ్డి వ్యాపారులు చేతుల్లోనూ. కర్మాకుమాకు పాత్రికేయులకే వ్యక్తులుగా పెరిగి పోయారు. తమ వ్యాపారుల అప్పులోమా లతో ఈ పత్రికలను అప్పుంగా పోరాడు. తమకే బూతిల గంటలో పడ్డట్టు వచ్చిన ఈ లాభాలు రెడ్డు పేపర్ పోగుపడేసుకు బాగుపడింది అందరికంటే ముందు బిర్లా మనుంటం.

చేతులు మారిన పత్రికలు

షేర్లుగా మారిన విరాళాలు

మొట్ట మొదట ఢిల్లీలో అశాలి పత్రికగా కాంగ్రెస్‌కు బలపరిచే దోరణిలో మొదలైన హిందుస్థాన్ టైమ్సు చిన్న ఎన్ను మొత్తాలు అప్పులుగా విరాళాలుఇచ్చి లెక్కలు తప్పుకున్నారు బిర్లా కొంతకాలానికి అంతే షేర్లుగా మార్చాడు. షేర్లు 50 శాతంవాటాలు అంటే పత్రిక సగం అయింది. హిందుస్థాన్ టైమ్సు విద్యాలయాన్ని పడింది 1918లో ప్రదానమైన ఆరోపణ కలకత్తాకు చెందిన రాధాలాండ్‌కంపెనీ మండిలీవిల్స్ వచ్చినట్టు చూపారు అసలు ఈ పేడ గల కంపెనీయే లేదని కనుంటబడుతుంది అసలు లేని నిల్వలను పంజాబ్ నేషనల్ బ్యాంకులో బాకట్టుపెట్టి రు 1.25 కోటు రాబట్టారు అ డబ్బును షేర్ల కొనుగోలుకు వాడు కున్నారు

మానవాతీత శక్తుల్ని పట్టిన దంపతులు

బిర్లాకి గత వదేళ్ళకు పైగా రామనాథ్ గోయంకా కొడుకు డి డి, కోడలు పరోజినీ గోయంకాలపై ఏదో ఒక విచారణ జరుగుతూనే ఉంది. కానీ వాళ్ళే చెక్కు చెదరడం లేదు మహాశక్తైన మానవాతీత శక్తులవ శ్రానుతో మాంటలేం పుణజాకుంటు న్నారు పత్రికా సామ్రాజ్యాన్ని నిర్వహిస్తూ యథేచ్ఛగా ఏలుతుంటున్నారు

మొత్తంమీద ఇటీవల దేశంలో రాజకీయ వాతావరణం మారుతున్నకొద్దీ కొత్తదనం ప్రారంభమయింది ఎక్స్‌ప్రెస్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్గా రామనాథ్ గోయంకా కొనసాగడానికి (1976 జూలై 31 న) కంపెనీ లా బోర్డు నిరాకరించింది ఉత్తర్వులు వ్యతిరేకంగా తిట్ పిటిషన్‌తో ఢిల్లీ హైకోర్టు కెక్కాడు గోయంకా

వ్యాపార రథచక్రాలకు పత్రికలు

ఈ గొలుసు పత్రికల వ్యవహారాల్లో గుప్త నిరోధక కమిషన్ ఏకారణను 1975 డిసెంబర్ 2 వ తేదీన అధికార ప్రకటన వెల్లడియింది

వార్తా పత్రికల విధులను వార్తా పత్రికేతర వ్యాపారాలకు మళ్ళించడం "కంపెనికి భిన్నమైనది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమైనది" కనుక ఈ విధులుమళ్ళించుపై అంటన వేయవలసిందిగా గుప్త నిరోధక కమిషన్ వ్యాయకాశా మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే వ్యక్తిగతంగా ఆదేశించారు. వార్తా పత్రికల కంపెనీలకు మొత్తం రు. 8 కోట్ల పష్టం వచ్చిందని అధికార ప్రకటన తెలిపింది

తెరవెనుక జరిగింది ఏమిటి ?

మొత్తంమీద అమాయకులు చేసే చివరికి పేడిలగ్గింది ఇంతలో నాడుయంగ ఏలా జరిగింది గోయంకా రిట్ పిటిషన్‌ను విచారిస్తున్న ఢిల్లీ హైకోర్టుకు డిసెంబర్ 5 వ ప్రభుత్వ న్యాయమూర్తి వచ్చారు.

మేనేజింగ్ డైరెక్టర్‌గా గోయంకా కొనసాగరాదని చేసిన విన్నపాన్ని కంపెనీ లాబోర్డు పునః పరిశీలించాలను తుందం దన్నారు దాంతో గోయంకా తరపు న్యాయవాది సిటిషన్ ఉపసంహరించారు ఈ కంగారీ అవక కథక బెరమంతా లాలూచీ జరిగిపోయినవి తెలిసిపోతూనే ఉంది

రెండోవుల దూడ

ఇప్పుడిక తెలుస్తున్నదేమంటే ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌గ్రూప్‌కు చైర్మన్‌గా కె కె బిర్లా ఉంటారు యాజమాన్యం అధిపతిగా గోయంకా మేనేజింగ్ డైరెక్టర్‌గా ఆర్ ఎన్ గోయంకా కొనసాగుతారు అటు గోయంకాంతా ఇటు ప్రభుత్వానికీ ఈ అత్యున్నత స్థానంలో బిర్లా నమిత్రీ అభ్యర్థి అయ్యారని తెలుస్తూంది ఎక్స్‌ప్రెస్‌బోర్డులో జరుగుతు ప్రభుత్వ డైరెక్టర్లుంటారు బహుశా వీళ్ళ కంగారుకాస్తాయ్యారి కమలాపతి ఏనమోషా (బరోడా రేయాన్) కొఠారి (భారత వాణిజ్య పారిశ్రామిక మండలిమాజీ అధ్యక్షుడు) రామకృష్ణ (కోకమలుమర్తాడు వ్యాపారి) ఎ కె ఆంథోనీ, (కేరళ సి. పి. ఎం అధ్యక్షుడు) అనుకుంటారు. చివరకు మనిషి ఇంటిలో బ్రెట్టుగా తగులుతారు.

పాప ప్రక్షాళనం ?

గోయంకాపై ఇక కేసులు ఉపసంహరిస్తారని అతకరగా ప్రక్షాళనం చేస్తారనీ కూడా కథనాలున్నాయి.

గోయంకా గొలుసు పత్రికలు దేశంలో కెల్లా పెద్దవి. 1973 నాటికి గ్రూప్‌కు మొత్తం 9.88 లక్షల పర్యుక్యులేషన్ గా 15 దినపత్రికలున్నాయి ఒక రకంగా ఇది బిర్లా పెత్తనంలో ఉన్న హిందుస్థాన్ టైమ్స్, దాని అనుబంధ ప్రచురణలతో ముడిపడుతుంది, దీనికి ఆరు దినపత్రికలు 3.66 లక్షల పర్యుక్యులేషన్ ఉంది.

వికేంద్రీకరణ కాదు— విలీనం

అంటే గుప్త సంస్థల సమీక్షకు ప్రతిపాదన విధేయతం, యాజమాన్య పోకేంద్రీకరణ పెరుక్కి నడుస్తున్నాయి. పత్రికా వ్యవస్థ రణపై ప్రభుత్వ ప్రభావంకంటిది పూర్తిగా బిర్లాంగ ఉంది

విధేయతం బయట మళ్ళిన గొలుసు కట్లు వేస్తున్నారు. వికేంద్రీకరణ బదులు విలీనం చేస్తున్నారు.

(మ్యాపింగ్ అర్థవిద్యోదయపత్రికలో పి. రామచంద్ర న్యాయం తాదాశంగా)



రైతు సంఘం ఆధ్వర్యాన జనవరి 23 న అర్జంకిలో జరిగిన ప్రదర్శన

తిమ్మాపురం పిర్కాలో వేయిమంది, పత్తికొండలో 800మంది రైతులప్రదర్శనలు

మరికొన్ని ప్రాంతాలలో ప్రదర్శనలు

కాకినాడ జనవరి 28

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపు మేరకు రైతాంగ సమస్యలపై కాకినాడ తాలూకా తిమ్మాపురం పిర్కా రైతుసంఘం ఆధ్వర్యాన వేయిమంది రైతులు ఈనెల 23 వ తేదీన ప్రదర్శన జరిపారు ప్రదర్శనలో 100 ఎడ్లబండ్లు కూడా పాల్గొన్నాయి తిమ్మాపురంలో బహిరంగ సభ 2 గంటలకు ప్రదర్శన జరుపుతారని కాకినాడలోని ముఖ్యమైన వీధులమీదుగా సాగింది.

ప్రదర్శన అనంతరం ప్రతినిధివర్గం జిల్లా కలెక్టరుకు రైతాంగ సమస్యలపై మెమొరాండం అందజేశారు.

పత్తికొండలో 800 మందితో ప్రదర్శన

కర్నూలుజిల్లా పత్తికొండలో 800 మంది రైతులు ఈ నెల 23వ తేదీన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శన అనంతరం రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. నాగప్ప, జిల్లా కార్యదర్శి శ్రీ తుడుపల రామయ్య, కార్యదర్శులు మెమొరాండం అందజేశారు.

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని కార్యదర్శులు ప్రకటించి వర్గానికి హామీ యిచ్చారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ తుడుపల రామయ్య ప్రసంగించారు.

అంతకు ముందు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం వద్ద శ్రీ బత్తిన అంజనేయ్య అధ్యక్షతన సభ జరిగింది సభలో తాలూకా పార్టీ సహాయ కార్యదర్శి శ్రీ ఏ నాగప్ప, తాలూకా యువజన సమాజ నాయకులు శ్రీయుతులు పి. రామచంద్రయ్య, ఎ. వి. అనంతలక్ష్మి లు ప్రసంగిస్తూ రైతాంగ ఉద్యమంవల్ల తమ సంపాదనాన్ని ప్రకటించారు.

అనంతరం శ్రీ బత్తిన రామలింగన్న 'అల్లూరి సీతారామరాజు' ఏకపాత్రాభినయాన్ని ప్రదర్శించారు.

ద్రోణాచలంలో

కర్నూలుజిల్లా ద్రోణాచలంలో 200మంది రైతులు ప్రదర్శన జరిపారు

ప్రదర్శన అనంతరం తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి కార్యదర్శి శ్రీ ఎస్ నాగప్పలు తాలూకా కార్యదర్శికి మెమొరాండాన్ని అందజేశారు

పల్నాడు తాలూకాలో

పల్నాడు తాలూకాలో రైతుసంఘం తరుపున ఈ నెల 23 వ తేదీన కార్యదర్శికు మెమొరాండాన్ని అందజేశారు.

తాలూకా రైతుసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పై కోటిరెడ్డి, కార్యదర్శి శ్రీ బిల్లా బ్రహ్మానందరెడ్డి నాయకత్వాన 20 గ్రామాల నుండి వచ్చిన 40 మందితో ప్రతినిధివర్గం కార్యదర్శికు మెమొరాండాన్ని అందజేసింది.

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని కార్యదర్శి ప్రతినిధి వర్గానికి తెలిపారు

చీపురుపల్లిలో

చీపురుపల్లి తాలూకా రైతుసంఘం నాయకత్వాన తమ్మిన 23 వ తేదీన రైతు ప్రదర్శన జరిగింది.

అనంతరం తాలూకా రైతుసంఘం అధ్యక్షులు శ్రీ అప్పాయ వాయుడు, ఉపాధ్యక్షులు శ్రీ కంది సూర్యనారాయణ, కార్యదర్శి శ్రీ బి. లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి శ్రీ ఎం పీతారామమూర్తి వాయకత్వాన ప్రతినిధి వర్గం కార్యదర్శులకు మెమొరాండం అందజేసింది.

కావలిలో

కావలి తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ మద్ది వి వెంకటసుబ్బయ్య కావలి సమ్మతుల శ్రీ గొట్టిపాటి కొండలరావుకు, మార్కెటింగ్ కమిటీ అధ్యక్షులు శ్రీ అయ్యవరెడ్డి, కావలి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఆర్ సుందరరావు, శీయతులు కె సుబ్బారాయుడు ఎస్ వెంకట్రావు వి అప్పయ్యచౌదరి తదితరులు కార్యదర్శులకు మెమొరాండం అందజేసినారు.

ఈనెల 23 వ ప్రదర్శన జరిపి తాలూకా తహశీల్దారుకు మెమొరాండం యిచ్చారు

తాలూకా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఎలిమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి శ్రీ కె నవదారెడ్డి కార్యదర్శి శ్రీ డి శంకరయ్య నాయకత్వం వహించారు.

పెద్దపల్లిలో ప్రదర్శన

కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో యీనెల 23 న రైతుల ప్రదర్శన జరిగింది

శ్రీయుతులు ఎస్ సంబయ్య, ఎర్. ముత్తయ్య నాయకత్వం వహించారు

ప్రదర్శన ఆర్ డి ఓ కార్యాలయానికి చేరిన అనంతరం ఆర్. డి ఓ లేనందుకు వేష్కారుకు మెమొరాండం అందజేశారు

ప్రదర్శనకు ముందు వంచాయతీ పార్కులో జరిగిన రైతుల సభలో పెద్దపల్లి తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ సంబయ్య గోదావరి జిల్లా కార్మిక నాయకులు శ్రీ ఎం భాస్కరరావు రైతుసంఘ కార్యదర్శి శ్రీ సుదర్శన్ రైతుల సమస్యలపై ప్రసంగించారు

ఈ కార్యక్రమంలో గోదావరి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నారాయణ, వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ వర్సా రాజలింగం, యువజన కార్యకర్తలు శ్రీ ప్రసాద్, శ్రీ మనోహర్ తదితరులు కూడా పాల్గొన్నారు

పులివెందుల తాలూకా

పులివెందుల తాలూకా రైతుసంఘం తరుపున యీ నెల 23 న జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు మెమొరాండం సమర్పించబడింది

తాలూకా రైతుసంఘంఅధ్యక్షులు శ్రీ కె స్వామిరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె వి. నాగిరెడ్డి, యువజన సమాజ అధ్యక్షులు శ్రీ కె. మునిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె దస్తగిరి, శ్రీ కె లింగమూర్తి నాయకత్వాన యీ కార్యక్రమం జరిగింది.

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆర్. డి వో హామీ యిచ్చారు

పత్తెనపల్లి తాలూకా

గుంటూరుజిల్లా పత్తెనపల్లితాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వంగా సుబ్బారావు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎమ్. గురవయ్య, శ్రీ గద్దె వీరయ్యల నాయకత్వాన యీనెల 23 న తాలూకా తహశీల్దారుకు రైతు సమస్యలపై మెమొరాండం యివ్వబడింది.

జనగామ, నర్సాపూర్‌ల్లో రైతు పదర్శనలు

హైదరాబాద్, జనవరి 29

రైతు సంఘం పిలుపుపై వరంగల్‌జిల్లా జనగామ పట్టణంలోని, చెర్యాల గ్రామంలోను, మెదక్‌జిల్లా నర్సాపూర్‌లోను రైతాంగ సమస్యలపై ప్రదర్శనలు జరిగాయి

జనగామలో 23 వ తేదీన 400 మంది రైతులుప్రదర్శనచేశారు ప్లేకార్డులు దరించి రైతుసంఘం ఏకాకాలు చేబూని రాష్ట్ర రైతునాయకులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ అర్ మల్లారెడ్డి, శ్రీ పి. అప్పలనారి, జిల్లా నర్సారెడ్డి, డి వి. గౌడ్ నాయకత్వాన నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనలు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు

అక్కడ తహశీల్దార్ లేనందున వేష్కార్ శ్రీ వెంకటేశ్వర్లుకు రైతాంగ సమస్యలపై నాయకులు మెమొరాండం సమర్పించారు మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని తహశీల్దారుకు మెమొరాండం సమర్పించారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జిల్లా ప్రతాపరెడ్డి కార్యవర్గ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ ప్రభృతులు ప్రసంగించారు శ్రీ రీమ్‌రెడ్డి రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.

వికారాబాద్‌లో 500 మందితో ప్రదర్శన

వికారాబాద్ తాలూకా రైతుసంఘం ఆధ్వర్యాన యీ నెల 23 న 500 మంది రైతులు శ్రీ జె రాంచంద్రారెడ్డి నాయకత్వాన తహశీల్ కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళి విన్నవి పంతకాలతో మెమొరాండం సమర్పించారు

రైతు సంఘ కార్యాలయం నుండి ప్రారంభమై పురవీధుల గుండా ఊరేగింపు తహశీల్దారు కార్యాలయానికి చేరుకున్నది

రైతుల సమక్షంలో తహశీల్దారు శ్రీ ఎం వి రామస్వామి మాట్లాడుతూ మెమొరాండంలోని కోర్కెలు పరిష్కారానికి సాధ్యమైన చర్యలు తీసుకోగలనన్నారు ఈ సందర్భంలో డిప్యూటీ తహశీల్దారు శ్రీ ఎం ఎ ఎస్ రజ్వీకూడా వున్నారు

అనంతరం జరిగిన సభలో జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎ ఆర్ దేవరాజ్ శ్రీ సాంబశివుడు, శ్రీ సయ్యద్ పరీక్ శ్రీ ఏమయ్య ప్రసంగించారు

చేర్యాలలో 300 మంది రైతుల ఊరేగింపు

వరంగల్‌జిల్లా జనగామతాలూకా చేర్యాల గ్రామంలోయీనెల 24న 300 మందిరైతులు రైతుసంఘం ఆధ్వర్యాన ఊరేగి పూర్ణ సమితి ఆఫీసుకు వెళ్ళి డి డి వోకు మెమొరాండం సమర్పించారు

అనంతరం జరిగిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీఆర్ మల్లారెడ్డి రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె విద్యారెడ్డి ఆంధ్రప్రదేశ్ గీత పనివాళ్ల సంఘ కార్యదర్శి శ్రీ డి వి గౌడ్ ప్రసంగించారు

కందుకూరులో

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకా రైతుసంఘం ఆధ్వర్యాన రైతులు ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరుకు రైతాంగ సమస్యలపై మెమొరాండం అందజేశారు

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని కలెక్టరు ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.

తాలూకా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ యిలిమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి శ్రీ కె నవదారెడ్డి శ్రీ డి శంకరయ్య నాయకత్వం వహించారు.

పెద్దపల్లిలో ప్రదర్శన

కరీంనగర్ జిల్లా పెద్దపల్లిలో యీనెల 23 న రైతుల ప్రదర్శన జరిగింది

శ్రీయుతులు ఎస్ సంబయ్య, ఎర్. ముత్తయ్య నాయకత్వం వహించారు

ప్రదర్శన ఆర్ డి ఓ కార్యాలయానికి చేరిన అనంతరం ఆర్. డి ఓ లేనందుకు వేష్కారుకు మెమొరాండం అందజేశారు

ప్రదర్శనకు ముందు వంచాయతీ పార్కులో జరిగిన రైతుల సభలో పెద్దపల్లి తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ సంబయ్య గోదావరి జిల్లా కార్మిక నాయకులు శ్రీ ఎం భాస్కరరావు రైతుసంఘ కార్యదర్శి శ్రీ సుదర్శన్ రైతుల సమస్యలపై ప్రసంగించారు

ఈ కార్యక్రమంలో గోదావరి జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నారాయణ, వ్యవసాయ కార్మిక నాయకులు శ్రీ వర్సా రాజలింగం, యువజన కార్యకర్తలు శ్రీ ప్రసాద్, శ్రీ మనోహర్ తదితరులు కూడా పాల్గొన్నారు

పులివెందుల తాలూకా

పులివెందుల తాలూకా రైతుసంఘం తరుపున యీ నెల 23 న జమ్మలమడుగు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు మెమొరాండం సమర్పించబడింది

తాలూకా రైతుసంఘంఅధ్యక్షులు శ్రీ కె స్వామిరెడ్డి, తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కె వి. నాగిరెడ్డి, యువజన సమాజ అధ్యక్షులు శ్రీ కె. మునిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ కె దస్తగిరి, శ్రీ కె లింగమూర్తి నాయకత్వాన యీ కార్యక్రమం జరిగింది.

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని ఆర్. డి వో హామీ యిచ్చారు

పత్తెనపలి తాలూకా

గుంటూరుజిల్లా పత్తెనపల్లితాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ వంగా సుబ్బారావు, తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ ఎమ్. గురవయ్య, శ్రీ గద్దె వీరయ్యల నాయకత్వాన యీనెల 23 న తాలూకా తహశీల్దారుకు రైతు సమస్యలపై మెమొరాండం యివ్వబడింది.

జనగామ, నర్సాపూర్‌ల్లో రైతు పదర్శనలు

హైదరాబాద్, జనవరి 29

రైతు సంఘం పిలుపుపై వరంగల్‌జిల్లా జనగామ పట్టణంలోని, చెర్యాల గ్రామంలోను, మెదక్‌జిల్లా నర్సాపూర్‌లోను రైతాంగ సమస్యలపై ప్రదర్శనలు జరిగాయి

జనగామలో 23 వ తేదీన 400 మంది రైతులుప్రదర్శనచేశారు ప్లేకార్డులు దరించి రైతుసంఘం ఏకాకాలు చేబూని రాష్ట్ర రైతునాయకులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి, శ్రీ అర్ మల్లారెడ్డి, శ్రీ పి. అప్పలనారి, జిల్లా నర్సారెడ్డి, డి వి. గౌడ్ నాయకత్వాన నినాదాలు చేసుకుంటూ ప్రదర్శనలు తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు

అక్కడ తహశీల్దార్ లేనందున వేష్కార్ శ్రీ వెంకటేశ్వర్లుకు రైతాంగ సమస్యలపై నాయకులు మెమొరాండం సమర్పించారు మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని తహశీల్దారుకు మెమొరాండం సమర్పించారు.

అనంతరం జరిగిన బహిరంగసభలో తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీఆర్ మల్లారెడ్డి రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఆరుట్ల రామచంద్రారెడ్డి తాలూకా రైతు సంఘ కార్యదర్శి శ్రీ కె విద్యారెడ్డి ఆంధ్రప్రదేశ్ గీత పనివాళ్ల సంఘ కార్యదర్శి శ్రీ డి వి గౌడ్ ప్రసంగించారు

కందుకూరులో

ప్రకాశంజిల్లా కందుకూరు తాలూకా రైతుసంఘం ఆధ్వర్యాన రైతులు ఈ నెల 23 వ తేదీన జిల్లా కలెక్టరుకు రైతాంగ సమస్యలపై మెమొరాండం అందజేశారు

మెమొరాండంలోని అంశాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని కలెక్టరు ప్రతినిధి వర్గానికి తెలియజేశారు.

తాలూకా రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీ యిలిమిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి శ్రీ కె నవదారెడ్డి శ్రీ డి శంకరయ్య నాయకత్వం వహించారు.

ప్రకాశంజిల్లా వార్తలు

(విశాలాంధ్ర విలేకరి)

ఆర్థిక మంత్రికి మెమొరాండం

ఒంగోలు, ఫిబ్రవరి 1

ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పీతల రంగారెడ్డి ఇటీవల ఒంగోలు వచ్చిన సందర్భంలో స్థానిక నాగార్జున గెస్టు హౌస్‌లో ఒంగోలు పట్టణ మునిసిపల్ కార్మిక సంఘం తరపున కార్యదర్శి శ్రీ గంగిశెట్టి కోటయ్య కలుసుకొని మునిసిపల్ కార్మికులను వార్డ వారీ తరగతి పని వారిగా గుర్తించాలని మునిసిపాలిటీలకు ఆర్థిక సహాయం చేయాలనీ, డి ఏ మెర్జిడ్ స్కేల్ మునిసిపల్ కార్మికులకు అమలు పర్చాలనీ మరియు కార్మికులకు యిస్తున్న రేషను ఒంగోలు కార్మికులకు యిస్తున్న రేట్లకు తేడావుందనీ, ఆ తేడా లేకుండా కార్మికులందరికీ సమానంగా ఒకటి ఎంపు బలంతో సాధించుకోవాలని కోరారు.

మురా వర్కర్సుయూనియన్ కార్యదర్శి శ్రీ రావెళ్ళ జాలయ్య కార్మికులందరి సంపాదన్ని పరిష్కరించాలని కోరారు.

తదుపరి స్థానిక యజమానులతో మాట్లాడి పెంచుటకు కర్చులు జరుపుటకు శ్రీ గంగిశెట్టి కోటయ్య శ్రీ ఆర్ జాలయ్య యింకా ముగ్గురిని కలవుకొని కర్చులు జరిపాలని తీర్మానించారు

ఒంగోలు బొగ్గు వ్యాపారుల సంఘం ఎన్నికలు

జనవరి 18 వ తేదీన ఒంగోలు ఆంధ్రా కోల్ డీలర్స్ అసోసియేషన్ బొగ్గువ్యాపారస్తుల సర్వ సభ్య సమావేశం జరగింది

ఆ సమావేశంలో అధ్యక్షులుగా శ్రీ దిగుమర్తి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా శ్రీ అబ్బూరి నరసయ్య కార్యదర్శిగా శ్రీ వి సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా శ్రీయం కృష్ణారావు కోశాధికారిగా శ్రీ పి పున్నారెడ్డి వీరుగాక శ్రీయుతులు కంకణాల పిల్లయ్య డి సుబ్బారావు ఎ వెంకటేశ్వరరావు టి రాదామణి కె కొండయ్య జి శేషిరెడ్డిలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు

పశుగణాభివృద్ధికి సంఘం ఏర్పాటు

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకా దొడ్డవరప్పాడు గ్రామంలో జనవరి 21 దేదీ ఆంధ్ర జనవరి ఎకువుల సంఘ మరియు కీలక గ్రామాభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం ఏర్పాటు చేయబడింది

ఈ సందర్భంగా జరిగిన సభకు శ్రీ పాటిబండ్ల వెంకట్రామయ్య అధ్యక్షత వహించారు

ఇప్పటి పశుగణమును పూర్వపు పశుసంపదను కాపాడి, విక్రయ పదుపాయములను చేయు ఉద్దేశంతో యీ సంఘం ఏర్పడి కమిటీని ఎన్నుకున్నారు

యీ సమావేశంలో డాక్టరు యం వై ఎల్ నరసింహారావు, డాక్టరు యం సుబ్బారావు, డాక్టరు వి చలమయ్య తదితరులు సంఘ ఆశయాలను గురించి మాట్లాడినారు

దీనికి అధ్యక్షులుగా శ్రీ మోపర్తి పున్నయ్య చౌదరి ఉపాధ్యక్షులుగా శ్రీ పాటిబండి వెంకట్రామయ్య, కార్యదర్శిగా శ్రీ నాళ్ళ లక్ష్మీకాంతం, కోశాధికారిగా శ్రీ నల్లూరి చిన్న వెంకట సుబ్బయ్యలను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

ఒంగోలు తాలూకా మహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకామహిళా సమాఖ్య కార్యవర్గ సమావేశం మల్లయ్య లింగం భవన్‌లో ఈ నెల 26 వ శ్రీమతి సూర్యకుమారి అధ్యక్షతన జరిగింది

సమావేశంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి శ్రీమతి గుజ్జుల సరళాదేవి మాట్లాడుతూ ఫిబ్రవరి 25 వ తేదీన ఎడుట జరుగు ప్రదర్శన జయప్రదం చేయాలని, సభ్యత్వం పూర్తిచేయాలనీ, సంతకాలు కోటా ప్రకారం పూర్తిచేయాలని కోరారు శ్రీమతి నల్లూరి పరిలక్ష్మి గూడా మాట్లాడినారు.

జిల్లాఫాసిస్టువ్యతిరేక వారోత్సవాలు

ఖమ్మం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నిర్ణయం

ఖమ్మం, ఫిబ్రవరి 27

ఫిబ్రవరి 2 నుండి 8 తేదీ వరకు అభివృద్ధి నిరోధక, ఫాసిస్టు వ్యతిరేక వారోత్సవాలను జరపాలని, హాస్టలు రేట్లను తగ్గించాలనే అంశాలను చేయాలని, ఫిబ్రవరి 3 వ తేదీన ఖమ్మంలో హాస్టల్ విద్యార్థుల పదన్ను జరపాలని నిర్ణయించారు

ఈ నెల 26 వ తేదీన జరిగిన ఖమ్మం జిల్లా విద్యార్థి ఫెడరేషన్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పైవిధంగా నిర్ణయించారు

ఈ సమావేశానికి పి. అమీర్ తుండ్ అధ్యక్షత వహించారు

సమావేశంలో జిల్లా విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ బాసిరెడ్డి వెంకటేశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ నిర్ణయాల గురించి, వివరించారు

సమావేశానికి వివిధ హాస్టల్స్‌కు చెందిన విద్యార్థులు హాజరయి, తమ సమస్యల గురించి సమావేశంలో వివరించారు.

నర్సాపురం తాలూకాలోని కొత్త గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు

నర్సాపురం ఫిబ్రవరి 1

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా తుందురు గ్రామంలో 20 వ తేదీన 3 నుండిలో పార్టీ శాఖ నిర్మాణం జరిగింది

శాఖ కార్యదర్శిగా శ్రీ కొండేపూడి చిట్టెయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ నేతల చిన పాపయ్యలను ఎన్నిక అయ్యారు

ఇళ్ళ స్థలాల గురించి పనిచేయడానికి కార్యక్రమం తీసుకోవడింది

ఇంతవరకు మార్క్సిస్టుపార్టీకి చెందిన గ్రామంగా ఇది వుండేది

ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లాకౌన

తమిళనాడులో డి.యం.కె. మంత్రివర్గం రద్దు

శాసనసభ రద్దు : పాలనా బాధ్యతలు స్వీకరిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు

న్యూఢిల్లీ, జనవరి 31

తమిళనాడులో డి.యం.కె. ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ రాష్ట్రపతి నేడు ఉత్తర్వు జారీచేశారు.

రాష్ట్ర శాసనసభను రద్దు చేస్తూ, రాష్ట్ర పరిపాలనా బాధ్యతలను కేంద్రం స్వీకరిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వు నేటి రాత్రి జారీ అయింది ఈ శాసనసభ పదవీకాలం ఈ ఏడాది మార్చి 21న ముగుస్తుంది రాజ్యాంగ నిబంధనల మేరకు రాష్ట్రంలో పరిపాలన నిర్వహించడం యిక ఏ మాత్రం సాధ్యంకాదని రాష్ట్ర గవర్నర్ శ్రీ కె కె షా పంపిన నివేదిక ఆధారంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356 క్రింద అధికారాల మేరకు రాష్ట్రపతి పై ఉత్తర్వు జారీ చేశారు.

నేటి సాయంత్రం సమావేశమైన కేంద్రమంత్రివర్గం రాష్ట్ర గవర్నర్ నివేదికను పరిశీలించి రాష్ట్రపతి పాలన విధింపుకై సిఫారసు చేసింది.

(తొలిదాత్రుల విస్తృతమైన వార్త వివరాలను అందిస్తున్నాం (సం)

రాష్ట్రపతి తరపున రాష్ట్రపతి పాలనా బాధ్యతలను నిర్వహించేందుకు గవర్నరుకు తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులైన శ్రీ పి దావే (పెట్రోలియం మంత్రిత్వశాఖ కార్యదర్శి), శ్రీ ఆర్. వి సుబ్రహ్మణ్యం (ఇంధనశాఖ కార్యదర్శి)లు నియమింపబడ్డారు

ఈ మేరకు రాష్ట్రపతి మరో ఉత్తర్వు జారీ చేశారు

తమిళనాడు గవర్నర్ నుండి తనకు నివేదిక అందిందని, ఆ నివేదికను, తనకు అందిన యితర సమాచారాన్ని పరిశీలించిన మీదట భారత రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం ఆ రాష్ట్రంలో ప్రభుత్వం కొనసాగలేని పరిస్థితి ఏర్పడినట్లు అభిప్రాయపడ్డానని రాష్ట్రపతి తమ ఉత్తర్వులో పేర్కొన్నారు

తమిళనాడులో రాష్ట్రపతి పాలన విధింపుకు ఇదే ప్రథమం 1967 నుండి డి ఎం కె అధికారంలో వున్నది డి యం. కె అధికారంలోకి రాకముందు కాంగ్రెసు పార్టీ అధికారంలో వుండేది

గవర్నర్ నివేదిక

తప్పుడు పరిపాలన అనీతి, అధికార దుర్వినియోగం ద్వారా డి యం కె మంత్రివర్గం ప్రజాతంత్రతనాలనే మౌలిక సూత్రమైన న్యాయం, సమానత్వ నియమాలను ఉల్లంఘించిందని గవర్నర్ తమ నివేదికలో పేర్కొన్నారు.

అత్యవసర పరిస్థితికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను డి యం కె లెక్కచేయలేదు అత్యవసర అధికారాలను దుర్వినియోగపరిచింది

స్వయం ప్రతిపత్తి డిమాండ్ ముసుగు క్రింద వేర్పాటువాద కార్యకలాపాలను డి యం కె ప్రోత్సహిస్తున్నది అని గవర్నర్ తమ నివేదికలో పేర్కొన్నారు

లోక్‌సభ ఎన్నికలతోపాటు ఎన్నికల నిర్వహణకు తమిళనాడు శాసనసభ పదవీకాలాన్ని మరో సంవత్సరం పొడిగించవలసిందిగా ఇటీవల డి యం. కె ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

అఖిలభారత మ్యూనిస్టు పార్టీ, అన్నా డి యం కె మునేత్ర కడగం తోపాటు అనేక పార్టీలు రాష్ట్రశాసనసభ పదవీకాలాన్ని పొడిగించటాన్ని వ్యతిరేకించాయి

ప్రధాని శ్రీమతిగాంధీ ఇటీవల మద్రాసు పర్యటనకు వెళ్ళినప్పుడు రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు, గ్రూపుల నుండి ఆమె వద్దకు అనేకమంది రాయబారాలు వెళ్ళడం తర్వాత ఆ విషయాలను పరిశీలిస్తానని ఆమె పత్రికల వారికి చెప్పడం జరిగింది

డి యం కె ప్రభుత్వం పార్టీ చేసిన నేరాలను కప్పి పుచ్చుకోడానికి మామూలు పద్ధతికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడటం చేసిందని తర్వాత జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ ఆమె అన్నారు.

అర్థికరంగంలో డి యం కె ప్రభుత్వం కేసుమరిందిన తీరుపై శ్రీ కరుణానిధికి బహిరంగ సభల నాయకత్వానికి మధ్య పత్రికలలో హింసాత్మక వివాదం చెలరేగింది. రాష్ట్రంలో అభివృద్ధి వ్యయాన్ని తగ్గించివేసినందుకు శ్రీమతి గాంధీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి కె బరువా తమిళనాడు మంత్రివర్గాన్ని తీవ్రంగా విమర్శించారు

ఉత్తరువు పూర్తి పాఠం

రాష్ట్రపతి జారీచేసిన ప్రకటన తర్వాత, యీ ఉత్తరువు జారీ చేశారు

రాజ్యాంగం మేరకు లేక ఆ రాష్ట్రంలో అమలులో వున్న ఏదైనా చట్టం మేరకు, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అప్పగించిన రాష్ట్ర గవర్నరుకు నిర్వహించేందుకు అధికారం గల అన్ని హక్కులను, ప్రకటనలని క్లాజు (ఎ) మేరకు రాష్ట్రపతి స్వాధీనం చేసుకున్నట్లని రాష్ట్రపతి సమీక్షణ, ఆదేశం, అధికారానికి లోబడి ఆ రాష్ట్ర గవర్నరే నిర్వహించాలని ప్రకటన క్లాజు (యస్) పట్ క్లాజు (1) మేరకు 1976 జనవరి 31 వ తేదీన భారత రాజ్యాంగం ఆర్టికల్ 356 క్రింద తాను జారీ చేసిన ప్రకటనలో అదేరీతిగా తెలియజేశారు.

వివిధ పార్టీల బలాబలాలు

మద్రాసు జనవరి 31

శాసన సభ రద్దు అయ్యే నాటికి తమిళనాడు శాసన సభలో వివిధ పార్టీల బలబలాలు యీ క్రింది విధంగా వున్నాయి

డి యం కె-107; ఎ డి యం. కె-17; పిండికేట్-13 కాంగ్రెసు 7; సి పి ఐ 6, ముస్లింలీగ్-8; ఫార్వర్డ్‌బ్లాక్ 7, స్వతంత్ర 4; తమిళ అరసు కజగం-1; ఇండిపెండెంట్-1; ఇతరులు 6, ఖాళీ-1.

నను కొనసాగించలేని పరిస్థితి ఏర్పడిందని తనకు విశ్వాసం కలిగినట్లు రాష్ట్రగవర్నరు కేంద్ర ప్రభుత్వానికి పంపిన నివేదిక అందగానే, తమిళనాడులో రాష్ట్రపతి పరిపాలన ప్రవేశపెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు అధికారులలో తెలియజేశారు

అనుపర్తిలో రు. 25 వేల గంజాయి స్వాధీనం

విశాఖపట్నం ఫిబ్రవరి 1

తూర్పు గోదావరి జిల్లాలోని అనపర్తి, మల్లిపాలి పట్టణాలలో 25 వేల రూపాయల విలువగల గంజాయి గత రాత్రి ఎక్సైజు అధికారు స్వాధీనం చేసుకొన్నారు

ఈ సందర్భంగా అరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు

న్యూస్‌ప్రింటుపై దిగుమతి నిషేధం రద్దు

మద్రాసు జనవరి 31

గత అక్టోబరులో న్యూస్‌ప్రింటు దిగుమతిపై ఎదించిన నిషేధాన్ని త్వరలో తొలగించనున్నట్లు ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీ కనోదివడేకర్ నేడు తెలియచేశారు

కార్పొరేషన్‌బోర్డు సమావేశానంతరం పత్రికా గోష్ఠిలో వినోద్‌వడేకర్ మాట్లాడుతూ వార్షిక కాంట్రాక్టు మేరకు సోవియట్ యూనియన్ నుండి దిగుమతి చేసుకొని 40 వేల టన్నుల వైట్ ప్రింటు మినహా, మరొక లక్ష టన్నుల వైట్‌ప్రింటు దిగుమతి చేసుకోవడం జరుగుతుందని చెప్పారు

కార్పొరేషన్ వద్ద 22 వేల టన్నుల వైట్ ప్రింటు నిలవవుంది దాదాపు వార్తా పత్రికలకు సరఫరా చెయ్యడం జరుగుతోంది

వచ్చే సంవత్సరానికి అవసరమైన న్యూస్ ప్రింటు సంపాదించడంలో కష్టం ఏమీ వుండదని, తాను కేంద్ర సమాచార మంత్రి శ్రీ వి ఎన్ శుక్లాతోను, న్యూస్ ప్రింట్ సరఫరా ప్రతినిధులతోను యిటీవల చర్చలు జరిపినట్లు ఆయన చెప్పారు

చాప్రాలాగని నుండి మరో 17 మృత దేహాలు వెలికితీత

చాప్రాలా, జనవరి 31

నేడు యల్ ఇ పి కాలువ నుండి 17 మంది బాలికల కాయాలను బయటికి తీసుకరావడంతో, చాప్రాలా బొగ్గుగనుల లోని ఒక గాలి చొచ్చుకుపోయే ప్రదేశంలో కనీసం 66 మంది గని కార్మికులు బ్రతికి వుండవచ్చునని యింతవరకు వెలికితీస్తూ వచ్చిన ఆశ నిరాశ అయి పోయింది

నేడు బయటికి తీసుకు వచ్చిన బాలిక కాయాలలో యింత వరకు 43 మృత దేహాలను బయటికి తీసుకు వచ్చారు

నేడు బయటికి తెచ్చిన మృతదేహాలన్నీ, లోగడ తెచ్చిన వాటికంటే మంచి స్థితిలో వున్నాయి వాటిలో 13 దేహాలను గుర్తు పట్టడం జరిగింది

బీహారు సిండికేట్, కాంగ్రెస్‌లో విలీనం

పాట్నా జనవరి 31

బీహారు సిండికేట్ కాంగ్రెసుకు చెందిన ఒక వర్గం నేడిక్కడ సమావేశమై కాంగ్రెస్‌లో విలీనం కావాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించింది

ఈ సమావేశానికి మాజీ శాసనసభ్యుడు ఎ ఐ సి సి (సిండికేట్) సభ్యుడైన శ్రీ కుమార్ గంగా ప్రసాద్ సింగ్ అధ్యక్షత వహించారు

తీర్మానం ఎత్తు సు ప్రధాని శ్రీమతి గాంధీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ డి కె బరువా బీహారు సి సి సి అధ్యక్షులు శ్రీ సీతారాం కేసరి కేంద్ర ఆరోగ్యమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌కు పంపడం జరిగిందని బీహార్ ప్రదేశ్ యువజన విద్యార్థి కార్యాచరణ సమన్వయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ హరికిశోరాయణ్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు

తీర్మానం అనంతర చర్యలను చేపట్టడానికి 5 గురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు

సమావేశంలో కీ॥ శే॥ కామరాజ్ స్మృతికి గౌరవ సూచకంగా రెండు నిమిషాలపాటు మౌనం పాటించడం జరిగిందన్నారు

వ్యతిరేక ప్రకటన

ఇది యిలా వుండగా బీహార్ సిండికేట్ కార్యకర్తలు విలీనాన్ని వ్యతిరేకిస్తున్నారని ప్రస్తుతం జరిగిందని చెప్పబడుతున్న విలీన సమావేశం మోసపూరితమైందని బీహార్ సిండికేట్ ప్రధాన కార్యదర్శులు శ్రీ రాజాకార్ ముఖ్యేశ్వర్ సింగ్ బిజ్ మోహన్ సింగ్, రాంప్రవేశ్ శర్మలు ఒక సంయుక్త ప్రకటనలో చెప్పారు

తిరువనంతపురం, జనవరి 31

ఫిబ్రవరి 2వ తేదీన బెంగళూరులో జరిగే అఖిలభారత స్వాతంత్ర్యయోధుల మహాసభకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం చేస్తారు.

పరిశోధన, అభివృద్ధిపట్ల పరిశ్రమల నిర్లక్ష్యం

కేంద్ర మంత్రి శ్రీ గుజ్రాల్ విమర్శ

మద్రాసు జనవరి 31

దేశంలోని పరిశ్రమలు పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలపట్ల ఆశక్తి వహించటాన్ని ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ కె గుజ్రాల్ విమర్శించారు

ఐ ఐ ఐ ఇండియన్ బ్యాంక్ ఎస్ ఆర్ డి సి ఎస్ ఐ ఆర్ లు సంయుక్తంగా ఏర్పాటు చేసిన పారిశ్రామిక పెట్టుబడిదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పై విధంగా విమర్శించారు

పరిశోధన, అభివృద్ధికార్యక్రమాలకనిధిని ఏర్పాటు చేయటానికి దేశంలోని పరిశ్రమల మొత్తం వ్యాపారం లేదా లాభాలపై ఒక శాతం లెవీ విధించే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు

విదేశాలలోని పరిశ్రమలు పరిశోధన అభివృద్ధి కార్యక్రమాలకు తమ వ్యాపారంలేదా లాభాలలో అయిదుశాతం కేటాయిస్తున్నాయని అన్నారు

ఈ కారణంగానే నిధిని ఏర్పాటుచేసే విషయాన్ని గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదన్నారు

దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధి మధ్య సమన్వయాన్ని సాధించే ప్రధాన సమస్యను ప్రణాళిక ఎదుర్కొంటున్నదని చెప్పారు

గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలలో 73 శాతం ప్రజలు నిత్య దరిద్రులుగా ఎలా వున్నారో ఆయన వివరించారు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటనను ప్రస్తావిస్తూ దారిద్ర్యాన్ని ఒక్కరోజులో తుడి పేయలేమని చెప్పారు గ్రామీణప్రాంతాలలో దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న అత్యధిక సంఖ్యాకులను ఉత్పత్తిదారులుగా మార్చటానికి ప్రయత్నం జరగాలన్నారు ఇందుకు వ్యవసాయాధారిత పరిశ్రమలను స్థాపించడమే సమాధానమన్నారు

అందుచేత ఈ రంగాలలో మనకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని చెప్పారు దేశంలోని అనేక పరిశ్రమలు దిగుమతి చేసుకోబడిన సాంకేతిక పరిజ్ఞానం ప్రాతిపదికగా ఏర్పాటు చేయబడ్డాయని అన్నారు. దీనివల్ల దిగుమతి చేసుకున్న వస్తువులకు లేదిపోని ప్రాధాన్యత యివ్వబడినప్రమాద పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

దిగుమతులకు తాను వ్యతిరేకిని కాదని, అయితే కంట్రోల్ వస్త్రాల తయారీ, విలాస వంతమైన వాహనాలకు ముడి వస్తువులు దిగుమతి చేసుకోవటం సహించతగినది అన్నారు.

అందుచేత దిగుమతి చేసుకోబడిన సాంకేతిక పరిజ్ఞానంపై ఎక్కువగా ఆధార పడరాదన్నారు

శ్రీ పి. సుందరయ్య ప్రకటన

కలకత్తా జనవరి 31

మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి సుందరయ్య తాను తన పదవికి రాజీనామా చెయ్యలేదని, తమ పార్టీ నుండి పెద్ద సంఖ్యలో సభ్యులు రాజీనామా చేసి, భారత కమ్యూనిస్టుపార్టీలో చేరిపోలేదని ఒక ప్రకటనలో తెలియజేశారు. అదేవిధంగా భారత కమ్యూనిస్టుపార్టీ వ్యాపిత చేస్తున్న అభిప్రాయాలు నిరాధారమేనని ఆరోపించారు

పంచదార టారిఫ్ ధర తగ్గింపు

న్యూఢిల్లీ, జనవరి 31

స్వేచ్ఛా మార్కెట్లో అమ్మడానికి ఉద్దేశించిన పంచదార టారిఫ్ ధరను ఫిబ్రవరి మాసానికి క్వింటాల్‌కు రు. 300 నుండి రు 295 లకు తగ్గించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించినట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలుపుతున్నది.

ఆర్థిక స్వాతంత్ర్య సాధనకు కార్మికుల భాగస్వామ్యం అవసరం

శ్రీ కె. వి. రఘువీరారెడ్డి ప్రసంగం

మద్రాసు ఫిబ్రవరి 1

రాజకీయ స్వాతంత్ర్యాన్ని ఆర్థిక స్వాతంత్ర్యంగా మార్చటానికి కృషి చేయాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. వి. రఘువీరారెడ్డి నేడు విజ్ఞప్తి చేశారు.

సత్య స్టూడియో కార్మికులకు డివిడెండ్లను పంచే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి క్రమంలో, యాజమాన్య నిర్ణయాలలో కార్మికులకు భాగస్వామ్యం ఉన్నప్పుడే ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించగలమని అన్నారు.

ఆర్థిక స్వాతంత్ర్యం లేనిదే రాజకీయ స్వాతంత్ర్యం అర్థం లేదన్నారు.

యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం, ప్రజలేవేటు రంగ పరిశ్రమలకు ఆయన విజ్ఞప్తి చేశారు

యాజమాన్యంలో తాను భాగస్వాములకున్న దానం కార్మికులకు కలిగినట్లయితే, అది ఉత్పత్తి పెరగటానికి దోహదం చేయగలదని అన్నారు

18 మంది స్టుడియో కార్మికులు మొదటి సంవత్సరానికి డివిడెండ్‌గా రు. 3571.60 పొందారు.

అప్రెంటిస్‌లకు భృతి పెంపు

న్యూఢిల్లీ, జనవరి 31

పాంకేతిక, పాంకేతికేతర తరగతులకు చెందిన అప్రెంటిస్‌లకు చెల్లించే స్టైపెండ్ల రేట్లను ప్రభుత్వం పెంచ చేసినట్లు కార్మిక మంత్రి శ్రీ కె వి రఘువీరారెడ్డి నేడు తన మంత్రిత్వ శాఖ అమలుజరిపిన సంప్రదింపుల కమిటీ సమావేశంలో ప్రకటించారు

ఈ నెల 28 నుండి అది అమలులోకి వస్తుంది

శిక్షణ పొందుతున్న దాదాపు 1.20 లక్షల మంది అప్రెంటిస్‌లకు దీనివల్ల లాభం చేకూరుతుంది

వరితంగా, అప్రెంటిస్‌లు యిచ్చు శిక్షణకాలం మొదటి సంవత్సరంలో నెలకు రు. 130 లు, రెండవ సంవత్సరంలో రు 140 లు, మూడవ సంవత్సరంలో 50 లు, నాల్గవ సంవత్సరంలో రు 200 లు పొందుతారు.

అలాగే, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు నెలకు రు 280 లు, డిగ్రీ సంస్థలనుండి కాండిడేట్ కోర్సు విద్యార్థులు రు 180, డిప్లొమా హోల్డర్లు రు 130 లు, డిప్లొమా సంస్థలనుండి కాండిడేట్ డిప్లొమా హోల్డర్లు రు 150 లు పొందుతారు.

భారతదేశంలో సానుకూల స్థితి : సోవియట్ మంత్రి గోల్డిన్ వివరణ

బొకారో, ఫిబ్రవరి 1

అత్యవసర పరిస్థితివలన భారతదేశంలో సానుకూల స్థితి ఏర్పడిందనీ, ప్రభుత్వ చర్యలు జయప్రదమవుతాయని సోవియట్ జాతి పరిశ్రమల మంత్రి ఎన్ వి గోల్డిన్ అన్నారు

బొకారో హిందుస్తాన్ వర్క్స్ కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ సీనియర్ అధికారుల సందేశితిని ఆయన నిన్న ప్రసంగించారు ఉక్కు కర్మాగారమంటే సైన్యంలో ఉండే క్రమశిక్షణ ఉండాలన్నారు భారత సోవియట్ ఇంజనీరు అపారకృషి ఫలితంగా బొకారోవద్ద అద్భుతాలు జరిగాయనిని ఆనందం వెలిబుచ్చారు.

బొకారో కర్మాగారం భారత సోవియట్ స్నేహానికి అతి పెద్ద స్మారకమని కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖ కార్యదర్శి దాదాదీ బాసు అన్నారు

బొకారో ఉత్పత్తి వివరాలను మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె సి జన్నా వివరించారు

అంతకు ముందు ఢిల్లీ నుండి శ్రీ దాసూద్ బాసుతో కలిసి వచ్చిన గోల్డిన్‌కు బొకారో విమాన స్థావరంవద్ద ఘన స్వాగతం లభించింది

రష్యనులో "ప్రపంచ ఇతిహాస దర్శనం"

శ్రీమతి గాంధీ హర్షం

మాస్కో, ఫిబ్రవరి 1

నెహ్రూ రచన "ప్రపంచ ఇతిహాస దర్శనం" రష్యన్‌లోకి అనువదించడాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ హర్షించారు

ఈ గ్రంథం చదివే రష్యన్ పాఠకులకు ఆమె ఒక సందేశం పంపారు. 'విజ్ఞాన పరిశోధన రంగంలో భారత-సోవియట్ సహకారానికి ఆ పుస్తకం ప్రచురణ ఒక శక్తిని ఉదాహరిస్తుంది అన్నారు.

'ప్రపంచ సంస్కృతి సకల వారసత్వాన్ని అవగాహనకోవడానికి చిత్తశుద్ధితో తపనపడిన మేధావి మన సత్యాన్ని ఈ పుస్తకం అవిష్కరిస్తుంది తాను భారతీయుడి నయినందుకు నెహ్రూ గర్వించారు. భారత దేశం చేదరికాన్ని అధిగమించాలనీ, సకల మానవాళి ప్రగతికీ, విజయానికీ మరోసారి ఎన్నదగిన సేవచేయాలనుకున్నారు అందుకే ఆసియా దృక్పథాన్ని ఆయన నమ్ముకుంటారు చరిత్ర గ్రంథాల్లో యీ దృక్పథం పట్ల తగిన శ్రద్ధ లేదు"

స్వాతంత్ర్యం, సంఘటితత్వం లేని జాతీయవాదం ప్రాతిపదికగా ఇన్న విశాలమైన అంతర్జాతీయ వాదం లేదిదే వసన్నర సంబంధాలుండలేవన్న మార్గాన్ని ప్రపంచ ఇతిహాస దర్శనం మనకు చూపిస్తుంది

చౌకధరకు సబ్బు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

భారతీయ ప్రమాణాల సంస్థ చౌకధర సబ్బును రూపొందించింది

ఈ సబ్బును నిపుణుల కమిటీ పరీక్షించి ఎక్కువ ధర సబ్బుల్లో 76 శాతం కొవ్వు పదార్థం వుండగా ఈ సబ్బులో కనీసం 70 శాతం కొవ్వుపదార్థం వుండాలని నిర్ణయించింది.

"సమాచార్" ప్రారంభం

విజయవాడ, ఫిబ్రవరి 1

గత అర్ధరాత్రి నరిగ్గా 12 గంటలు కావడంతోనే యు.ఎన్.ఐ., పి టి ఐ వార్తా సంస్థలు తమ తమ పేర్లను మార్చివేసి "సమాచార్" పేరులో వార్తలు యివ్వడం ప్రారంభించాయి.

"పైరుమీద పొటాష్ వేశా...
దోమపోటు బారినుంచి నివారించుకున్నా;
ఎక్కువ ధాన్యం పండించుకున్నా"
పొటాష్ - 40 కిలోలు - ఫైరుమీద,
2 సమభాగాలుగా వాడితే...
తగ్గుతాయి చీడలు, పండుతుంది ధాన్యం!
ఇండియన్ పొటాష్ లిమిటెడ్
IPSA POTASH 286, తంబుచెట్టి వీధి, మద్రాసు-600 001
IPCH 42

మంగళగిరి మున్సిపల్ ఛైర్మన్ శ్రీ గోపాలరావుకు ఘన సన్మానం

మంత్రిచే తైలవర్ణ చిత్రం ఆవిష్కరణ

మంగళగిరి, జనవరి 30

మంగళగిరి మున్సిపల్ ప్రథమ ఛైర్మన్ శ్రీ గోలి గోపాలరావుకు యీ నెల 21 న యిక్కడ వివిధ ప్రజాసంఘాల, ప్రముఖులతో ఏర్పడిన ఆహ్వాన సంఘం ఆధ్వర్యాన ఘనమైన సన్మానం జరిగింది

ఈ సందర్భంగా ఆయన అరడుగుల తైలవర్ణ చిత్రపటాన్ని మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఆవిష్కరించారు

ప్రత్యేకంగా అలంకరించిన డీ పులో శ్రీ గోపాలరావును పట్టణ అభ్యుదయ సమితి అధ్యక్షులు ప్రముఖులు పేలకు పైగా ప్రజలతో పూరేగింపుగా మున్సిపల్ ఆఫీసుకు తీసుకువెళ్ళారు దారి పొడవునా ఆయనకు అనేకమంది పూలమాలలు వేసి స్వాగతం చెప్పారు హైస్కూలునుండి మున్సిపల్ ఆఫీసువరకు విద్యుద్దీపాలు అలంకరించారు. పెద్దయెత్తున బాణసంచా కాల్చారు

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య అధ్యక్షత వహించారు ఆహ్వానసంఘం తరపున, వివిధ ప్రజా సంఘాలు, వ్యాపార సంస్థల తరపున శ్రీ గోపాలరావుకు పూలమాలలు, నూతన వస్త్రాలతో ఘనంగా సత్కరించారు.

శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ శ్రీకృష్ణ మాట్లాడుతూ, పట్టణఅభ్యుదయ సమితి ప్రజాహిత కార్యక్రమాలు అమలుకు చేసిన కృషిని కమ్యూనిస్టుపార్టీ, వివిధ ప్రజా సంఘాలు, మున్సిపల్ కౌన్సిలర్లతో కలసి పేదలకు ఇళ్ళ స్థలాలు, రోడ్ల నిర్మాణం తదితర సమస్యలపై శ్రీ గోపాలరావు చేసిన బహుముఖ సేవలను ప్రశంసించారు

పట్టణంలో మంచినీటి సమస్య విచారణకు తన సహకారం తీసుకుంటూ విసుగు విరామం లేకుండా ఆయన చేసిన కృషిని శ్లాఘించారు.

మున్సిపల్ పరిపాలనా వ్యవహారాలేగాక చేనేత ఉత్పత్తిదారుల మార్కెటింగ్ సొసైటీ రాష్ట్ర సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికై చేనేతరంగం అభివృద్ధికి శ్రీ గోపాలరావు పాటుపడుతున్నారన్నారు నిష్పాక్షపాతతో ప్రజల అభివృద్ధికి కృషి చేసిన ఆయనను సన్మానించడం చాలా సముచితమన్నారు.

మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు మాట్లాడుతూ యింటి అపూర్వ సన్మానం ఎంతటి విస్వార్థి ప్రజాసేవకులకోగాని జరగదని, యిందులో చాలా ప్రత్యేకత వున్నదని అన్నారు శ్రీ గోపాలరావు చాలా పట్టుదలగల మనిషి అని, తాను చేపట్టిన కార్యక్రమం పూర్తయ్యేవరకు విశ్రమించరని అన్నారు,

గుంటూరు, విజయవాడ కార్పొరేషన్‌లు అయ్యే అవకాశం వున్నదని, అలాగే గుంటూరు, విజయవాడ, తెనాలి తదితర అర్బన్ ఏరియాగా ఏర్పాటు చెయ్యాలనే ఆలోచన వున్నదని ఆయన అన్నారు ఈ ప్రాంతంలో చైర్మన్‌గా శ్రీ గోపాలరావు, శాసనసభ్యులుగా శ్రీ శ్రీకృష్ణ చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ యిక్కడ సమస్యలు పరిష్కారానికి కార్యకర్తలా తాను కృషి చేయగలనన్నారు.

శ్రీ తుర్లపాటి కుటుంబరావు మాట్లాడుతూ యింతమంది పెద్దల, ప్రజల మన్ననలందుకున్న శ్రీ గోపాలరావు ధన్యులన్నారు

ఆహ్వాన సంఘం తరపున శ్రీ మునగాల మంగయ్య, శ్రీ గోపాలరావుకు సన్మాన పత్రం, పట్టణసమస్యలపై మంత్రికి వినతి పత్రం సమర్పించారు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్స్ పెన్షనర్ల సంఘం తరపున మంత్రికి కొత్కెల పత్రం సమర్పించబడింది.

శ్రీ ప్రగడ కోటయ్య మాట్లాడుతూ శ్రీ గోపాలరావు చేసిన రంగం అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రత్యేకంగా వివరించారు పాత మంగళగిరిలో కళ్యాణ మండపం నిర్మాణంలో ఆయన ప్రముఖపాత్రవహించారన్నారు

ఇంకా శ్రీయుతులు గంజి పున్నయ్య, అప్పా వంశీవయ్య, శుక్రాల తిరుపతిరాజు, భావన్నారాయణ, ఆకురాతి వెంకటేశ్వరరావు కూడా శ్రీ గోపాలరావును అభినందిస్తూ మాట్లాడారు ఎలక్ హెల్తు నూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ ప్రేమానంది, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ కృష్ణారావు గుంటూరు మున్సిపల్ కమిషనర్ శ్రీ నారయ్య తదితర అధికార, అనధికారులు కూడా వేదిక నలంకరించారు

ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కొంగ్రు అదిశేషు వందన సమర్పణతో సభ ముగిసింది.

బంగ్లాదేశ్‌లో "ప్రజాతంత్రీకరణ"

ఢాకా జనవరి 31

పౌర హక్కులలోని కొన్ని భాగాలను నిరోధిస్తూ గతంలో జారీచేసిన అధ్యక్ష తీర్మానాలను తిరిగి ప్రయోగం తీవ్రంగా పరిశీలిస్తున్నదని బంగ్లా అధ్యక్షుడు ఎ ఎమ్ సయీమ్ చెప్పారు

ప్రజాతంత్ర వ్యవస్థ పునరుద్ధరణకు తగిన వాతావరణాన్ని సృష్టించే సామాజిక లక్ష్యం సాధించి, అధికారాన్ని వికేంద్రీకరించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ సదస్సులో నిన్న ఆయన చెప్పారు ఎలాంటి వాక్షికతా లేని ప్రభుత్వం ఏర్పరిచేందుకు చర్యలు తీసుకున్నానన్నారు

మిలాఖత్ దార్మ శిక్షించే ఉత్తర్వు, అనేక పారిశ్రామిక సంస్థలను జాతీయం చేసే ఉత్తర్వులను రద్దు చేశాము గతంలోని ప్రభుత్వాల చట్టాల కింద అరెస్టయిన 3338 మందిని విడుదల చేశాము ఇంకా ఉన్న ఖైదీలను కేసులను పరిశీలిస్తున్నాము అన్నారు.



ఐ.ఎల్.టి.డి. కార్మిక వ్యతిరేక చర్యలు

ప్రధాన మంత్రికి మెమొరాండం

విజయవాడ జనవరి 29

ఐ. ఎల్. టి. డి, కంపెనీ మేనేజ్‌మెంటు కార్మికులకు చెల్లించే కడుపు భత్యంలో కోత పెట్టడాన్ని అత్యవసర పరిస్థితిలో కొట్టి డిపోలను మూసివేయడం జరిగిందని శ్రీ ఇంద్రజిత్ గుప్తా, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తా కూడా పార్లమెంటులో ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్. టి డి కంపెనీ కార్మికుల యూనియన్ ప్రధాన మంత్రికి పంపిన ఒక మెమొరాండంలో కోరింది.

ఆ మెమొరాండంలో ఇంకా ఇలావుంది.

ఆంధ్రప్రదేశ్‌లో 50 సంవత్సరాలకు పైగా ఈ కంపెనీ పని చేస్తున్నది.

రు. 2 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన ఈ కంపెనీ ప్రతి సంవత్సరం పెట్టుబడికి సమానంగా లాభాలను పొందుతూ మొత్తం రు. 40 కోట్లు వ్యాపారం చేస్తున్నది.

రాష్ట్రంలోని పొగాకు ఉత్పత్తిలో 40 నుండి 50 శాతం పొగాకును ఈ కంపెనీ కొనుగోలు చేస్తుంది. ప్రతి సీజనులో 20 వేల మంది కార్మికులు పని చేస్తుంటారు

ఈ కంపెనీ లాభాలను పెంచుకోవడానికై 1975 జనవరి ఒకటవ తేదీ నుండి పెరిగిన కడుపుభత్యాన్ని ఇవ్వలేదని ప్రకటించింది

అంతక్రితం జరిగిన ఒప్పందం ప్రకారం 1975 లో పెరిగిన 40 పాయింట్లకుగాను లోబాకు రు. 1 బోనస్‌ను కడుపు భత్యాన్ని పెంచాల్సి వుంది.

పొగాకు వేలబోర్డు నిబంధనల ప్రకారం ఈ విధంగా కడుపుభత్యంచెల్లింపుకు మేనేజ్‌మెంటు, గుర్తింపబడిన కార్మికుల యూనియన్ మధ్య వాగ్వాదం జరిగింది.

ఈ వాగ్వాదం ఉత్తరార్థంలో యూనియన్ కాలపరిమితి ముగియడంతో, కడుపుభత్యం పెంపుదలలోనూ మరికొన్ని కోర్కెలతో సత్రాన్ని మేనేజ్‌మెంటుముందు ఉంచడం కూడా జరిగింది

ప్రస్తుతం మేనేజ్‌మెంటు కడుపుభత్యం కోరికను హామీపోవడమే గాకుండా, ఒత్తిళ్లు, తాడికొండ సంబూరులలోని డిపోలు మూసివేసేటు నోటీసు జారీ చేసింది

ఈ డిపోల్లో దాదాపు 3 వేల మంది సీజనల్ కార్మికులు దాదాపు 15 20 సంవత్సరాలనుండి పనిచేస్తున్నారు.

కార్మికుల యూనియన్ అందజేసిన కోర్కెల సత్రానికి వ్యతిరేకంగా యాజమాన్యం జరుపుతున్న దాడి ఇది.

కడుపుభత్యం చెల్లింపు విషయంలో కార్మికులకు - ఇతర వీళ్ళందరికీ మధ్య వివక్షత చూపించడం జరుగుతున్నది

కనుక ఈ విషయంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని కడుపుభత్యం చెల్లించేటట్లు, డిపోలు మూసివేయకుండా చూడాలని ఆ మెమొరాండంలో కోరబడింది

మెమొరాండం కాపీలను కేంద్ర రాష్ట్ర కార్మిక మంత్రులకు ఎ ఐ యు టి యు సి జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇంద్రజిత్ గుప్తాకు, రాజ్యసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ భూపేష్ గుప్తాకు కూడా పంపడం జరిగింది

14 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి

సోవియట్‌లో

మాస్కో, జనవరి 31

1975 వ సంవత్సరంలో సోవియట్ యూనియన్‌లో 14 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తి చేయబడినట్లు నేడిక్కడ ప్రకటించబడింది

గత సంవత్సరం యు యస్.యస్.ఆర్. సుప్రీం సోవియట్ అందచేసిన సమాచారం ప్రాతిపదికపై ఇక్కడి విదేశాల నిపుణులు లెక్కలుకట్టి పై సమాచారం ప్రకటించారు

1975 వ సంవత్సరంలో వాతావరణం అనుకూలంగా లేనందువల్ల ఆహారధ్యాన్యాల, ఉత్పత్తుల పెర్గుదలకు తగ్గాయని కేంద్ర గణాంకసంస్థ పై సమాచారం అందచేస్తూ తెలిపింది

1976 ఆహారధ్యాన్యాల ఉత్పత్తి లక్ష్యం 21 50 కోట్ల టన్నులు

1975 వ సంవత్సరంలో ఆ ఖరైన తొమ్మిదవ ఎనభవర్షి ప్రణాళికలో ప్రధానమైన సామాజిక, ఆర్థిక కర్తవ్యాలు పూర్తి చేయబడ్డాయనీ, పారిశ్రామిక కావివృద్ధి ఉత్పత్తుల మార్కెటింగ్ లక్ష్యాలు మించిపోయాయని తెలిపింది.

1976 వ సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యం 6 7 శాతం నిర్ణయించగా 7 0 శాతం, విద్యుత్ శక్తి 108 బిలియన్ కోట్ల కిలోవాట్ల అవర్లు 49 1 కోట్ల టన్నులు, గ్యాస్ 28 9 వందల కోట్ల ఘనపుమీటర్ల ఉక్కు 14 1 కోట్ల టన్నుల ఉత్పత్తి అయాయి

ఈ సంవత్సరంలోని తలసరి ఆదాయం 4.2 శాతం పెరిగింది. సంవత్సరాంతానికి దేశ జనాభా 25 55 కోట్లు, అంటే సంవత్సరంలో జనాభా 22 లక్షల పెరిగింది

స్వయం నిర్ణయాధికారం ద్వారానే పాలస్తీనా సమస్య పరిష్కారం

శ్రీ స్వరణ్‌సింగ్, శ్రీ మీర్ ఖాసింల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 31

అరబ్బులకు స్వయం నిర్ణయాధికారాన్ని మంజూరు చేయడంద్వారానే పాలస్తీనా సమస్యకు నిజమయిన పరిష్కారం లభిస్తుందని మాజీ కేంద్ర రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, జమ్మూ-కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం నేడిక్కడ చెప్పారు.

పాశ్చాత్య దేశాల సహాయంతో ఇజ్రాయిల్ హస్తగతం చేసుకున్న భూభాగాన్ని ఈజిప్టు జోర్డాన్, సిరియాలకు తిరిగి యిచ్చివేసినందువల్ల సమస్య పరిష్కారంకాదని వారు చెప్పారు

జమియతుల్ ఇస్లామియా, పాలస్తీనా హిమాయత్ కమిటీ "భారతదేశం-పాలస్తీనా" అన్న అంశంపై ఏర్పాటు చేయబడిన గోష్ఠిలో వక్తలు మాట్లాడుతూ స్వాతంత్ర్యం అవసరం అని, విస్తరణవాద కార్యకలాపాలు నిజమవుతాయని కావున, సయ్యద్ మీర్ ఖాసిం ప్రసంగిస్తూ చెప్పారు

అరబ్బుల పోరాటం న్యాయసమ్మతమైనదనీ, అందుచేతనే భారతదేశం వారికి అనుకూలంగా ప్రపంచ పామరి వ్యక్తిచేందుకు సహాయం చేసిందనీ, ఏ దేశమూ బలవంతంగా ఆక్రమించిన భూభాగాలను కాపాడుకోలేదనీ చెప్పారు

అరబ్బుల పోరాటం న్యాయసమ్మతమైనదనీ, అందుచేతనే భారతదేశం వారికి అనుకూలంగా ప్రపంచ పామరి వ్యక్తిచేందుకు సహాయం చేసిందనీ, ఏ దేశమూ బలవంతంగా ఆక్రమించిన భూభాగాలను కాపాడుకోలేదనీ చెప్పారు

రేడియో

మంగళవారం ఫిబ్రవరి 3
శక 1891 మాఘ 14

హైదరాబాద్ (ఎ)

403.4 మీ (740 కి. హె)

6 00 వందే మాతరం; 6.10 భక్తిరంజని, ఎస్ ఎస్ రాజశేఖరం కృతులు; 6.55 కొత్తపాట, 7.30 చిత్రసీమ - జరిగిన కథ, దేశోద్ధారకులు, దేవుడు చేసిన మనుషులు, పెదలు మారాలి, శ్రీకృష్ణ సత్య, నందన, రాధమ్మపెళ్ళి, కాదు, 8 30 కె రాజలక్ష్మి - గానం. 11.45 ఉన్నత పాఠశాలలకు, 12.20 హిందీ పాఠం; 1.00 చిత్రసీమ - బందిపోటు దొంగలు, పుట్టిళ్లు, మెట్టినిల్లు నేనూ మనిషినే ఆత్మీయులు, మామూలవారే; 2.10 ఉన్నత పాఠశాలలకు, 5 30 ఈపాట నేర్చుకుందాం. 5 45 సంగీత సుధ - నేతులూమన్, పొన్నుస్వామి - నాదస్వరం. 7 45 ఈ నాటి విషయం 8.00 నాటిక, 8 45 మన రాష్ట్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు. 9 30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్, 9 45 రాగం, తానం, పల్లవి - నూరేళ్ల దిన సత్యనారాయణ - గానం; 10. 0, వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357 1 మీ (840 కి హె)

6 00 వందే మాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు, 6.10 భక్తి రంజని, దేశభక్తిగేయం, రామదాసు కీర్తనలు, హనుమాన్ మంజరి; 7.15 చైతన్య రథం; 7 30 జయవిన్యాసం - కె. వెంకటముని - డోలు; 7.45 చిత్రతరంగిణి; 8 30 ఎమ్ వి సత్యనారాయణరావు వయొలిన్; 11.45 ఉన్నత పాఠశాలలకు; 1.00 చిత్రతరంగిణి, 2.10 ఉన్నత పాఠశాలలకు; 5.30 సంగీత శిక్షణ (దేశభక్తి గేయం); 5.45 హిందీ పాఠం; 6.30 యువవాణి 7.45 హైదరాబాదు వలె; 8 00 'బసిరి' నాటిక; 9.15 స్నాటి లైటీ, 9 30 నేషనల్ ప్రోగ్రామ్ ఆఫ్ టాక్, 9 45 రాగం, తానం, పల్లవి హైదరాబాదు మండి; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

322.6 మీ. (936 కి. హె.)

ప్రసారము - I

6.00 వందేమాతరం, మంగళధ్వని 6.01 భక్తిరంజని - శ్రీ ఆంజనేయ స్తవం శ్రీ లక్ష్మీ నృసింహ కావలంబం, పెద్దింటి సూర్యనారాయణ, దీక్షితదాసు కృతులు, పుష్పాంజలి-భక్తి గీతాలు; 7.30 సుబ్బి సంగీతం - కె రంగనాథం - వీణ, 7.45 ఆదాన (హిందీ భక్తిగీతాలు).

ప్రసారము - II

12.05 మధుమంజరి; 1.00 చెంబై వైద్యనాథ భాగవతార్ - గానం.

(1. II ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె)

ప్రసారము III

8. 0 స్వరమాలిక; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

కడప

(333.3 మీ. 900 కి. హె.)

ప్రసారము - I

6.00 వందేమాతరం; 6 40 సుప్రభాతాలు; 7.30 కర్ణాటక సంగీతం - నాదవి కృష్ణమూర్తి - నాదస్వరం. 8.30 చిత్రమంజరి.

ప్రసారము - II

12.05 చిత్రహారి - ఇద్దరు మిత్రులు; 1.00 కర్ణాటక సంగీతం - నాదవి కృష్ణమూర్తి - నాదస్వరం.

ప్రసారము - III

5.45 చిత్రమాల - కథారాయుడు కుంకుమరేఖ, కుటైవం జలగోత్రాలు, 8 30 ఆర్. ఎస్. యుదిర్వనం కథానిక

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కొల్లూరులో మేధావుల సమావేశం

కొల్లూరు, జనవరి 31

ఇటీవల గుంటూరుజిల్లా కొల్లూరులో ఉపాధ్యాయులు, ఉద్యోగుల వర్తక ప్రముఖులతో కూడిన మేధావుల సమావేశం జరిగింది. 100 మంది హాజరయిన సమావేశంలో పెట్టి ప్రసంగ రాజకీయ పరిణామాలపైన దేశ పరిస్థితులపైన శ్రీ ఈమ్మనేని నాగేశ్వరరావు ప్రసంగించారు భారత కమ్యూనిస్టుపార్టీ ప్రస్తుత రాజకీయ వంతాను వివరించారు

ఈ సమావేశానికి శ్రీ మాదల వెంకట రత్తయ్య అధ్యక్షత వహించారు. పరికులను శ్రీ చంద్రం స్వాగతం పలికారు.

తప్పక చూడండి!
పాడిపంటలు
తొలిరాత్రి
నిదిభారత్
జీతాదేవదాస


"జిల్లా కలెక్టుగారు నాకు 'సోగ్గాడు శోభనాద్రిగారు' అని రాసారు తెలుసా?"
అన్ని జిల్లాల్లో అన్ని వర్గాలవారు 'శభాష్ సోగ్గాడు' అంటున్నారు....
తప్పక చూడండి!
సోగ్గాడు

ముచ్చటైన అచ్చుపనులకు
స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్

బ్రిటన్ విలేకరులకు డిటెన్షన్

జాంబియా అధికారులచే

లుసాకా, జనవరి 31

జాంబియా అధికారులు బ్రిటన్ విలేకరులను ఇద్దరిని డిటెయిన్ చేసినట్లు బ్రిటన్ హైకమిషన్ నిన్న తెలియజేసింది

రైలు పెట్రోగ్రాడ్ చెందిన బ్యూరోవాడిక్ ఫ్రాన్సిస్ పైమ్సుకు చెందిన స్టీవర్ట్ రాబిని సాయుధ పోలీసులు లుసాకా ప్రధాన పోస్టాఫీసువద్ద అపివేసి ప్రశ్నించారని, అనంతరం పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించారని తెలుస్తున్నది. ఇంతవరకు వారిని విడుదల చేయలేదని తెలుస్తున్నది.

ఈ విషయంపై జాంబియా అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ సంఘటన పట్ల బ్రిటన్ హైకమిషన్ ఆందోళనను వ్యక్తం చేసింది.

రైల్వేల్లో హిందీ అధికారుల పోస్టులు మంజూరు

న్యూఢిల్లీ, జనవరి 31

రైల్వేల్లో హిందీ వినియోగాన్ని మరింత త్వరితం చేయడానికై ఎక్కువ సంఖ్యలో హిందీ అధికారుల పోస్టులు మంజూరు చేయడం జరిగిందని రైల్వే మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీ నేడిక్కడ తెలిపారు

రైల్వేబోర్డులోను జోనల్ రైల్వేలలోను ఈ పోస్టులు మంజూరు చేయబడ్డాయి

నేడిక్కడ జరిగిన రైల్వే హిందీసలహా బోర్డుల సమితి సమావేశంలో స్వాగతోపన్యాసం చేస్తూ అయన పై విషయం తెలిపారు

సమావేశానికి అధికార, అనధికార సభ్యులు రైల్వేశాఖ స్టేట్ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి, రైల్వేబోర్డు చైర్మన్ శ్రీ యం.ఎన్. బెరీ ఇతర సభ్యులు హాజరయ్యారు,

రైల్వేల్లో హిందీ వాడకం అన్ని స్థాయిల్లోను సంతృప్తికరంగా వుందని రైల్వే మంత్రి తెలిపారు

హిందీ మాట్లాడే ప్రాంతాల్లోని కొన్ని రైల్వే కార్యాలయాల్లో 80 శాతం పని హిందీలో జరుగుతున్నదని, ఏవిధంగా చూసినా అది చెప్పుకోదగిన కృషి అని అన్నారు

రైల్వేల్లో పనిచేస్తున్న మొత్తం 3484 మంది టైపిస్టులలో 5131 మంది టైపిస్టులను, 591 మంది టైపిస్టులకు, 1375 మంది టైపిస్టులకు హిందీలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు

8 సంవత్సరాలు పూర్తయిన స్త్రీ ఖైదీల విడుదల

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, జనవరి 31

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకుని కేరళ ప్రభుత్వం మహిళా ఖైదీలను వారి శిక్షలలో రెమిషన్ మంజూరు లేపింది.

జీవిత ఖైదు విధించబడి 8 సంవత్సరాలు శిక్ష అనుభవించిన మహిళా ఖైదీలు విడుదల చేయబడతారని నేడిక్కడ అధికార పత్రికా ప్రకటనలో తెలియచేయబడింది.

అగ్నిప్రమాదంలో 300 ఇళ్ళు దగ్ధం

విశాఖజిల్లా గ్రామంలో

విశాఖపట్నం, జనవరి 31

ఇక్కడి నుండి 20 కిలోమీటర్ల దూరంలోని చిన్నపాలెంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 300 ఇళ్ళు దగ్ధమయినట్లు నేడిక్కడికి ఆలస్యంగా అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది

ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.

ఈ ప్రమాదం వలనంగా దాదాపు రు 2 లక్షలు నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది అధికార వర్గాలు తెలిపాయి

కుటుంబానికి రు 100 చొప్పున శిక్షణ సహాయానికి రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆ వర్గాలు చెప్పాయి

హంగరీ శాస్త్రజ్ఞులకు హైదరాబాద్‌లో ఇస్కాన్ సన్మానం

హైదరాబాద్, జనవరి 31

ప్రపంచ ప్రఖ్యాతి చెందిన పి గాడ్ (హంగరీ) జీవశాస్త్ర పరిశోధన కేంద్రం నుండి వచ్చిన ప్రముఖ శాస్త్రజ్ఞులకు ఇక్కడి ఇస్కాన్ కార్యాలయంలో ఘనసన్మానం జరిగింది

ప్రస్తుతం భారతదేశంలో అధికార పర్యటన జరుపుతున్న ఈ బృందానికి డాక్టర్ ఆల్‌ఫోల్డి నాయకత్వం వహిస్తున్నారు,

27 వ తేదీన జరిగిన సభలో అతిథులను డాక్టర్ పి. యస్ భార్గవ పరిచయం చేశారు.

ప్రతిపదార్థం తరపున ఆల్‌ఫోల్డి ప్రసంగిస్తూ సన్మానంపట్ల ఆనందాన్ని కృతజ్ఞతనూ వెలిబుచ్చారు. ప్రస్తుతం బాక్టీరియాపై తమ పరిశోధన వివరాలను దీనివల్ల అభివృద్ధి చెందుతున్న ఉపయోగాలనే ఉపవాలను అందచేస్తూ కేంద్ర గణాంకసంస్థ పై పనవాలను అందచేస్తూ తెలిపింది

1976 ఆహారధ్యాన్యాల ఉత్పత్తి లక్ష్యం 21 50 కోట్ల టన్నులు

1975 వ సంవత్సరంలో ఆ ఖరైన తొమ్మిదవ ఎనభవర్షి ప్రణాళికలో ప్రధానమైన సామాజిక, ఆర్థిక కర్తవ్యాలు పూర్తి చేయబడ్డాయనీ, పారిశ్రామిక కావివృద్ధి ఉత్పత్తుల మార్కెటింగ్ లక్ష్యాలు మించిపోయాయని తెలిపింది.

197 వ సంవత్సరంలో పారిశ్రామిక ఉత్పత్తి లక్ష్యం 6 7 శాతం నిర్ణయించగా 7 0 శాతం, విద్యుత్ శక్తి 108 బిలియన్ కోట్ల కిలోవాట్ల అవర్లు 49 1 కోట్ల టన్నులు, గ్యాస్ 28 9 వందల కోట్ల ఘనపుమీటర్ల ఉక్కు 14 1 కోట్ల టన్నుల ఉత్పత్తి అయాయి

ఈ సంవత్సరంలోని తలసరి ఆదాయం 4.2 శాతం పెరిగింది. సంవత్సరాంతానికి దేశ జనాభా 25 55 కోట్లు, అంటే సంవత్సరంలో జనాభా 22 లక్షల పెరిగింది

గృహస్థాశ్రమాన్ని కుదించాలని వినోబా

వార్ధా, జనవరి 31

పాతికేళ్ళ వరకూ కఠిన బ్రహ్మచర్యం, నలభై ఏళ్ళ తర్వాత సంసార జీవితాన్ని వ్యూహరీత్యా త్యజించడం ద్వారా జనాభా పెరుగుదలనూ, వ్యాధులను అరికట్టాలని ఆచార్య వినోబాభావే సలహా ఇచ్చారు,

జనాభా పెరుగుదలవల్లనే మలేరియా, ట్యుబర్క్యులోసిస్ చివరికి కుమవంటి వ్యాధులు పెరిగి పోతున్నాయని చెప్పారు

ఎమర్జెన్సీ అత్యయంలో విన్న ఉదయం జరిగిన మహాసాష్ట్ర కుష్ఠురోగులు, పనివారల మహాసభలో ఆయన ప్రసంగించారు.

పాతికేళ్ళు, నలభై ఏళ్ళ వయసు మధ్య కాలానికే గృహస్థాశ్రమాన్ని పరిమితం చేయాలని అన్నారు. మాంసాహారం మానికి జనాభా పెరుగుదల నిరోధించడానికి కృషి చేయాలని చెప్పారు

బాలమురళీకృష్ణకు సంగీత నాటక అకాడమీ అవార్డు

న్యూఢిల్లీ జనవరి 31

కర్ణాటక సంగీతంలో (గాత్రం) సంగీత నాటక అకాడమీ అవార్డు శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణకు లభించింది.

అవార్డులను, పెర్సోనిస్టులను ఈ క్రింది వారిని సంగీత నాటక అకాడమీ ఎంపిక చేసింది.

పెర్సోనిస్టు: శ్రీ రసిక్‌లాల్, చోటాలాల్ వర్మ, పండిత రవిశంకర్, శ్రీమతి టి. బాలసరస్వతి, శ్రీ జుబిన్ మెహతా, శ్రీ ఇంవార్ ఎజియాపువదారియర్ అవార్డులు సంగీతం శ్రీ భీమసేన్ జోషి (హిందూస్థానీ సంగీతం గాత్రం) శ్రీ రాంనారాయణ్ (హిందూస్థానీ వాద్య సంగీతం) సారంగి (శ్రీ మంగళంపల్లి బాలమురళీకృష్ణ (కర్ణాటక సంగీతం గాత్రం) శ్రీ యం ఎస్ మురుగ భూపతి (కర్ణాటక వాద్య సంగీతం మృదంగం) శ్రీ ఎన్ వి కృష్ణమూర్తి కుటినాంబినన్ (నృత్య నాట్య సంగీతం, మద్దెల) శ్రీమతి ఇందుబాల (సంగీతం) నృత్యం: శ్రీ కృష్ణచంద్ర నాయక్ (ఛౌపుత్యాన్సు - గౌడు) శ్రీమతి రజనీ మాయిని (మణిపూరి) కుమారి రోహిన్ కుమారి (కథక్) శ్రీ కె. శంకరన్‌కుట్టి (కథకళి) నాటకం శ్రీ విజోన్ భట్టాచార్య (నాటకరచన) శ్రీమతి విజయ మెహతా (దర్శకత్వం) శ్రీమతి షేలిరాదేవి (నటన బెంగాలీ) శ్రీ యుగంధర్ (జానపద రంగాలు)

ఈ సంవత్సరం మార్చినెలలో జరిగే ప్రత్యేక ఉత్సవంలో ఈ జాతీయులకు అవార్డులు పెర్సోనిస్టులు అందచేస్తారు

చిన్నచిత్రాలకు పెద్ద బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 31

ఇటీవల వర్ధమాన దర్శకులతో జరిగిన 9 వ అంతర్జాతీయ వ్యవసాయం ఫిలిం పోటీలో భారత్ పాల్గొనడంచిన ఇటాలియన్ చిత్రం "ట్రాయిలర్ ది టేబుల్ బర్డ్"కు బంగారు ఎలుగు బహుమతి లభించింది దీని నిర్మాత శ్రీ కె. కపిల్, దర్శకుడు శ్రీ విక్టర్ బెనర్జీ

మరొక చిత్రం "ఇండ్యూస్డ్ బ్లీడింగ్" రజత ఎలుగును గెలుచుకుంది. దీని నిర్మాత శ్రీ కపిల్. దర్శకుడు శ్రీ మురక్ తోషి

వాణ్యత లేని వస్త్రాలు సహకార సంఘాల పైరుద్ది

ప్రజల్ని మోసగిస్తున్న మిల్లులు

అహ్మదాబాద్, జనవరి 31

తమవద్ద పేరుకున్న నిల్వల గురించి ఎక్కువ ఇక్స్‌పైర్ మిల్లులు మోసం చేస్తున్నాయనీ, నిల్వలను ఎంపిక చేయడలో సహకార సంఘాలు పక్షపాతం చూపుతున్నాయనీ జాతీయ సహకార వినియోగ సమాఖ్య విమర్శించింది

తమవద్ద ఉన్న అసలు నిల్వల గురించి ఈ సమాఖ్యకు తెలిపే మిల్లులు ప్రదర్శించవలసిందిగా ఇక్స్‌పైరై మిల్లులను కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ ఆదేశించిందని సమాఖ్య ఉపాధ్యక్షుడు పి హేమ్‌షా నేడిక్కడ చెప్పారు

బొంబాయిలో గత బుధ గురువారాల్లో జరిగిన సమావేశం వల్ల మిల్లుల ప్రదర్శన జరిగింది

సహకార సంఘాల నిల్వలను కొనుగోలు చేసేందుకై ఏర్పరచిన ఆ సమావేశానికి మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ కేరళ, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్ సహకార సమాఖ్యలు నీహోల్సేల్, పరచూరాల సహకార సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు

17 600 బేళ్ళ ఎవరాలను మిల్లులు చూపించాయి ఇందులో మార్చినెలకు ముందుగా పాకింగ్ చేసినవి 6800. ఈ నిల్వకు వాణ్యతలేదనీ, ప్రమాణాలకు తక్కువగా ఉండనీ సహకార సంఘాలు విరాకరించాయని శ్రీ షా అన్నారు. 1971 నిల్వలను చాల తక్కువ మిల్లులు ప్రదర్శించాయి కాము ఉత్పత్తి చేయనున్న వస్త్రాలకు వ్యాపార ప్రచారం చేసుకోవడానికి. వాణ్యత లేని పాత నిల్వలను వదిలించుకోవడానికి ప్రదర్శనను వినియోగించుకున్నారని చెప్పారు.

గత సంవత్సరాంతానికి కంట్రోలు వస్త్రాల పేర్ల 10 800 ఉన్నాయి కానీ మిల్లులు వాటి పాకింగ్ లేదీ కానీ అంతకు ముందు పాకింగ్ ఆర్డర్ నంబర్ లేదీగానీ మిల్లులు చూపలేదు వీటిలో 5200 బేళ్ళ తక్కువ వాణ్యత గలవి నిరాకరణల మేరకు వీటిని చూడగా లేదో సమాఖ్య విచారణ జరిగింది. దీనితో మరొక 2400 బేళ్ళు వెనక్కు తక్కువవున్నాయని కొనుగోలుకు సమాఖ్య నిరాకరించింది

మరో 1500 బేళ్ళను సంబంధించి అవి ఉన్నాయో లేవో మిల్లులు ధృవీకరించడం లేదు. రాష్ట్ర సమాఖ్యలు కేవలం 3500 బేళ్ళు కొనగలిగాయి ఇక్స్‌పైర్ కమిషనర్ నూచించిన మేరకు ఈ వస్త్రాల వాణ్యత ఉంటే 30 వేల బేళ్ళు కొనాలని ముందు తలపెట్టారు

నిల్వకగురించి తగిన సమాచారం వివరాలతో కాలాన్నివినియోగపరుచుకోవడానికి ఇక్స్‌పైర్ కమిషనరేకు తాము లేఖరాశామని శ్రీ షా చెప్పారు

వాణ్యతలేని గుడ్డను సహకార సంఘాలు నేత్తినపేసి ప్రైవేటు మార్గాలద్వారా వాణ్యత గలవస్త్రం అంటగట్టాలని ఇక్స్‌పైర్ మిల్లులు చూస్తాయి దేశంలో కంట్రోలు వస్త్రాన్ని సహకార సంఘాలద్వారా సరఫరా చేయాలని దీనివల్ల గ్రామీణ, పట్టణ పేదలకు ప్రత్యేకంగా వస్త్రాల సరఫరా జరుగుతుందని శ్రీ షా చెప్పారు.

అంగోలాలో అపజయాలు ఫోర్డ్ ఆక్రోశం

వాషింగ్టన్, జనవరి 31

అంగోలాలో అమెరికా అనుకూలవర్గాలు "పైనికంగా వాజయం పాలవుతున్నాయ"ని అధ్యక్షుడు ఫోర్డు ఆందోళన ప్రకటించారు

నేషనల్ ప్రెస్ యూనిటీకు అమెరికా నిధులను పార్లమెంటు ఆపివేయడాన్ని అండించారు రేడియో పెరిపిషన్ న్యూస్ డైరెక్టర్లతో గడిపాక్షి అయన మాట్లాడారు. కడుపు కోతపెడుతూ చేసిన తీవ్రమైన అపనిందానికి తర్వాత అమెరికన్‌లే చింతించాల్సి వస్తుందని వెల్లడించారు.

అంగోలాలో తమ కీలుబొమ్మ సంస్థలకు సి ఐ ఎ. ద్వారా సాయం అందించడాన్ని ఫోర్డు సమర్థించారు. 2 కోట్ల 80 లక్షల డాలర్ల రహస్యసాయం కొనసాగిస్తున్నారు పైగా ఇదంతా అంగోలాప్రజల సమతవిత వ్యాప్తి తాపే నిర్ణయించుకునే అవకాశం ఇవ్వడానికేనని చెప్పారు

8 సంవత్సరాలు పూర్తయిన స్త్రీ ఖైదీల విడుదల

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, జనవరి 31

అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని పురస్కరించుకుని కేరళ ప్రభుత్వం మహిళా ఖైదీలను వారి శిక్షలలో రెమిషన్ మంజూరు లేపింది.

జీవిత ఖైదు విధించబడి 8 సంవత్సరాలు శిక్ష అనుభవించిన మహిళా ఖైదీలు విడుదల చేయబడతారని నేడిక్కడ అధికార పత్రికా ప్రకటనలో తెలియచేయబడింది.

అగ్నిప్రమాదంలో 300 ఇళ్ళు దగ్ధం

విశాఖజిల్లా గ్రామంలో

విశాఖపట్నం, జనవరి 31

ఇక్కడి నుండి 20 కిలోమీటర్ల దూరంలోని చిన్నపాలెంలో శుక్రవారం రాత్రి సంభవించిన అగ్నిప్రమాదంలో దాదాపు 300 ఇళ్ళు దగ్ధమయినట్లు నేడిక్కడికి ఆలస్యంగా అందిన అధికార వార్తలవల్ల తెలుస్తున్నది

ప్రమాద కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.

ఈ ప్రమాదం వలనంగా దాదాపు రు 2 లక్షలు నష్టం సంభవించినట్లు అంచనా వేయబడింది అధికార వర్గాలు తెలిపాయి

కుటుంబానికి రు 100 చొప్పున శిక్షణ సహాయానికి రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసినట్లు ఆ వర్గాలు చెప్పాయి

గోదా, జనవరి 31

జనతాప్రంట్ అభ్యర్థి దలాల్ గోపాల్‌దాస్ నరోత్తమదాస్ (సిండికేట్) తన కాంగ్రెస్ ప్రత్యర్థిపై 6 ఓట్ల తేడాతో గెలుపొంది జిల్లా పంచాయతీ అధ్యక్షుడుగా నేడు ఎన్నికయ్యారు.

జగపతి సిబ్బంది సంక్షేమార్థం నిర్మించబడిన చిత్రం
జగపతిస్టాఫ్ ఎంటర్‌ప్రైజెస్
పిచ్చిమారాజు
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకుడు
వి.బి.రాజేంద్రప్రసాద్
నిర్మాతలు పి ఎస్ రెడ్డి . వి.ఎస్ రామమూర్తి



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటరి అండ్ పబ్లిషరి . టి. వెంకటేశ్వరరావు; ఎడిటర్ : పి. రాఘవాచారి, ముద్రణ : స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్, విజయవాడ-520004. R. No. 1138/57